నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక

నల్లగొండ
1

గురువారం | డిసెంబర్ 05, 2024 | www.navatelangana.com

EARTHQUAKE



ఉమ్మడి జిల్లాలో... భూ ప్రకంపనలు

- తీవ్రత రిక్టర్ స్కేల్ పై 5.3 పాయింట్స్ గా అధికారుల అంచనా....
- భూమి లోపల 40 కి.మీ నుంచి ఈ రేడియేషన్ ఉద్భవించినట్టు తేల్చిన అధికారులు...
- మళ్లీ వచ్చే అవకాశం : అధికారులు
- అప్రమత్తంగా ఉండాలి, జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి జిల్లాలో భూ ప్రకంపనలు భయాందోళన కలిగించాయి. బుధవారం ఉదయం 7.23 గంటల సమయంలో ఒక్కసారిగా భూమి కంపించటంతో ఉమ్మడి జిల్లాలో ప్రజలు ఆందోళన చెందారు. 3 నుంచి 5 సెకండ్ల పాటు 10 నిమిషాల్లో 3 సార్లు భూమి కంపించింది. తీవ్రత రిక్టర్ స్కేల్ పై 5.3 పాయింట్స్ గా అధికారుల అంచనా వేశారు. భూమి లోపల 40 కి.మీ నుంచి ఈ రేడియేషన్ ఉద్భవించినట్టు అధికారులు తేల్చారు. నల్గొండ జిల్లా చిట్యాల లో భూ ప్రకంపనలు జరిగాయి.అక్కడ 2 సెకన్ ల పాటు భూమి కంపించిందని ప్రజలు తెలిపారు. ఒక్కసారిగా బారీ శబ్దాలు రావడంతో జనాలు భయంతో ఇంటి నుంచి బయటికి పరుగులు తీశారు. నకిరేకల్‌లో పది నిమిషాల్లో మూడుసార్లు ప్రకంపనల జరిగాయి. ఇంట్లో ఉన్న వంట సామగ్రి ఎలక్ట్రానిక్ వస్తువులు చిందరవందరంగా కిందపడిపోయాయి. సూర్యాపేట జిల్లాలో మునగాలలో స్వల్పంగా భూమి కంపించడంతో స్థానికుల భయాందోళన చెందారు. యాదాద్రి జిల్లాలో మోత్కూర్, అర్వపల్లి లో కొన్ని క్షణాల పాటు భూమి కంపించి భూ ప్రకంపనలు జరగడంతో జనాలు భయంతో ఇంటి నుంచి బయటకు పరుగులు తీశారు. యాదాద్రి జిల్లాలోని యాదగిరిగుట్టలో స్వల్ప భూకంపం స్తంభవించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని జిల్లాలలో భూమి కంపించి భూకంపం ఆనవాళ్ళు కల్పించడంతో ప్రజలు ఒక్కసారిగా ప్రజలు ఉలిక్కిపడ్డారు. మళ్లీ భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెప్పడంతో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు ఆందోళన పడుతున్నారు. ఎప్పుడు భూకంపం వస్తుందేమోనని భయాందోళనకు గురవుతున్నారు.

పారిశుధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీకి చెందిన పారిశుద్య సిబ్బందికి బుధవారం నాడు స్థానిక కమలాన్నిహుదు ఏరియాస్పత్రికిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ భానుప్రసాద్ నాయక్, డాక్టర్లు చక్రవర్తి, అవని, నర్సింగ్ సూపర్డెంట్ హాస్పిటల్ సిబంది, మునిసిపల్ కమీషనర్ డి శ్రీను, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ముగిసిన సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

- ఉత్సహాభరితంగా సాగిన సభలు
- కార్యకర్తల్లో ఉత్సాహం
- పార్టీ నిర్మాణం పై దిశ నిర్దేశం

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా 21వ మహాసభలు నల్గొండ జిల్లా మిర్యాలగూడలో మూడు రోజులపాటు ఉత్సాహభరితంగా సాగి ముగిశాయి. తొలిరోజు సోమవారం హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఎన్ఎస్పి క్యాంపు వరకు వేలాదిమందితో మహా ప్రదర్శన నిర్వహించారు. ఎర్ర చొక్కాలు, ఎర్ర శారీలతో వాలంటీర్లు ప్రత్యేక ఆకర్షనంగా నిలిచారు. ఎన్ఎస్పి క్యాంపులో జరిగిన భారీ బహిరంగ సభకు వేలాదిమంది హాజరయ్యారు. ఈ సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి హాజరై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి భవిష్యత్తులో చేపట్టబోయే ఉద్యమాల గురించి వివరించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. సమాజానికి ఎర్ర జెండా ఎంతో అవసరమో కులంకుశంగా వివరించి ప్రజల్లో అవగాహన కల్పించారు. బహిరంగ సభ అన్ని వర్గాల ప్రజల్లో ఒక చర్చనీయాంశంగా మారింది. మంగళవారం, బుధవారం స్థానిక బృందావన్ గార్డెన్లో జరిగిన ప్రతినిధుల సభలు పండుగ వాతావరణంలో సాగాయి. మొదటిరోజు మంగళవారం పార్టీ జెండాను సీనియర్ నాయకులు అచ్చాలు ఆవిష్కరించగా అధ్యక్ష ఉపన్యాసం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి చేశారు. జిల్లాలో పార్టీస్థితిగతులు చేపట్టిన ఉద్యమాలు భవిష్యత్తు ఉద్యమాలు గురించి వివరించారు. ప్రారంభ ఉపన్యాసం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర రాజకీయాలను వివరించారు. రాష్ట్రంలో పార్టీ పరిస్థితి, బలాబలాలు వివరించి పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలను దిశ నిర్దేశం చేశారు. ఈ ప్రతినిధుల సభకు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ప్రసంగించారు. అదే విదంగా ట్రాప్రా రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి మాట్లాడారు. అంతకుముందు అమర వీరులకు నాయకులకు పూలమాలు వేసి నివాళులర్పించారు. భోజన విరామం తర్వాత మండలాల వారిగా గ్రూప్ చర్చలు నిర్వహించారు. అనంతరం కార్యదర్శి నివేదికపై అభిప్రాయాలు సేకరించారు. ఆయా మండలాల్లో చేపట్టిన ఉద్యమాలు, పార్టీ పరిస్థితి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన కార్యక్రమాలను నాయకత్వ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ప్రజాసంఘాల పనితీరును కూడా ఆయా సంఘాల బాధ్యులు వివరించారు. అనంతరం ప్రతినిధులు ఇచ్చిన ప్రశ్నలకు జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సమాధానం ఇచ్చారు. రాష్ట్ర కేంద్రం నుంచి వచ్చిన పరిశీలకులు ఎస్. వీరయ్య ప్రతినిధిని ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీ నిర్మాణం, బలోపేతం కోసం సూచనలు చేశారు. అదేవిధంగా కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి పోతినేని సుదర్శన్ మాట్లాడారు. 41 మందితో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిని, నూతన కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకొని మహాసభలు ముగిసినట్టు ప్రకటించారు. మూడు రోజులు సాగిన ఈ మహాసభలు పండగ వాతావరణం లో జరగగా కార్యకర్తలు నూతన ఉత్తేజ నిండుతుంది. మహాసభల స్ఫూర్తితో పార్టీ నిర్మాణానికి బలోపేతం చేసే విధంగా కార్యకర్తలు కృషి చేస్తారని మాహాసభ ఆశాభావం వ్యక్తం చేసింది.

స్థానిక పరిస్థితుల ఆధారంగా ప్రణాళిక రూపొందించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



స్థానిక పరిస్థితుల ఆధారంగా గ్రామస్థాయి స్థానిక సంస్థల్లో 15వ ఆర్థిక సంఘం నిధులను , నియమ నిబంధనల ప్రకారం 2025- 26 సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు . బుధవారం ఆమె జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 2025-2026 సంవత్సరానికి సంబంధించి 15 వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి రూపొందించే కార్యచరణ ప్రణాళిక పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, రైతు వేదికలు అన్ని ప్రభుత్వ సంస్థలకు తాగునీరు అందించేందుకు ప్రణాళికలో చేర్చాలని చెప్పారు. ఈ విషయమై ప్రత్యేక అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్థానిక పరిస్థితులను ఆధారంగా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. అలాగే పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు తదితర సంస్థలలో పారిశుధ్య పనులు చేపట్టేందుకు ప్రణాళికలో ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, మరమ్మతులు, అసంపూర్తిగా మిగిలిపోయిన అంగన్వాడి పనుల పూర్తి, ప్రహరీల నిర్మాణం, అంగన్వాడీ భవనాల మరమ్మతు, అలాగే ఇతర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన మరమ్మతులు, ప్రహరీల నిర్మాణం వంటివి చేపట్ట వచ్చని, వాటి కింద పనులు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. ముందుగా జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి 2025-26 సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూపొందించే ప్రణాళికపై నియమ నిబంధనలను వివరించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాల అమలు

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తుందని, మున్ముందు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఐశ్వర్య సాయి కళ్యాణమండపంలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానిగా ఇందిరాగాంధీ ఈ దేశానికి గొప్ప పరిపాలన అందించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా పక్షపాత పార్టీ అని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక శక్తిని పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆ కోవలోనే భవిష్యత్తులో మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ శేఖర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ బోళ్ల వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వర్లు మునిసిపాలిటీ చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్, డిపిఎం మోహన్ రెడ్డి, ఏపిఎం బి. నరహరి, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ కుట్ర

- ఎమ్మెల్యే బాలు నాయక్



నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే లక్ష్యంతోనే ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ గురుకుల, ఆదర్శ పాఠశాల వసతి గృహాలలో విద్యార్థులు అస్వస్థతకు గురికావడానికి కుట్ర జరుగుతుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని దుగ్యాల ఆదర్శ పాఠశాల,కళాశాల సందర్శించి వసతిగృహంలో అస్వస్థకు గురైన విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. విద్యార్థినులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోగా వారు ఎమ్మెల్యేకు నాణ్యతలేని బియ్యం కూరగాయలు వండి పెడుతున్నారని,తాగునీటి సమస్య ఉందని తమ సమస్యలను ఏ కరువు పెట్టుకున్నారు. నాణ్యమైన ఆహారాన్ని,తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చి,వారితో కలిసి సహా పంక్తి భోజనం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తుందని,విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను,నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, విధులపట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు. వంట ఏజెన్సీ వాళ్ళు నాణ్యతలేని వంటలు వడ్డిస్తే విధులు నుండి తప్పిస్తామని హెచ్చరించారు. మూడు రోజులుగా సరిదైన భోజనం చేయకపోవడంతో విద్యార్థినులు కడుపునొప్పితో నీరసంతో అస్వస్థకు గురయ్యారని,ఆహారం కలుషితం కాలేదని,వైద్యులు విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్స అందిస్తున్నారని తెలిపారు.అనంతరం మండలాభివృద్ధి కార్యాలయంలో కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను అర్హులైన 20 మంది లబ్దిదారులకు అందజేశారు. మండలంలోని అంగడిపేట, తిరుమలగిరి, మేడారం, చింతల్ తండా పంచాయతీలలో సీసీ రోడ్లకు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పి శ్రీనివాస్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్,మాజీ ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీవో చంద్రమౌళి, ఎంఈవో వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనయ్య, ఎపీఒ శ్రీనివాస్,పంచాయతీరాజ్ అధికారి జీవన్, నాయకులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,పరమేష్ యాదవ్, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మణ్ నాయక్,నారాయణ, సత్తయ్య' శంకర్ నాయక్, శివాజీ నాయక్, సత్యనారాయణ, దస్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చేతిరాత పుస్తకాలు అందజేత



నవతెలంగాణ-నల్లగొండ

మండలంలోని చిన్న మాదారం ఉన్నత పాఠశాలలో పనిచేసే ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఏడవ తరగతి విద్యార్థులకు చేతిరాత కాపీ రైటింగ్ పుస్తకాలను ఉచితంగా అందించారు. బుధవారం ఎంఈఓ వి. పద్మ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. రోజు ప్రాక్టీస్ చేసిఆంగ్లంలో విద్యార్థులు అందమైన చేతిరాతను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. రాత బాగుంటే మార్కులు అధికంగా సాధించవచ్చునని తెలిపారు.



బాలుర గురుకులంలో సబ్ కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-దామరచర్ల

మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలను బుధవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ బుధవారం తనిఖీ చేశారు. పాఠశాల స్టోర్ రూమ్ లో ఉన్న పలు రకాల కూరగాయల లో ఆగమైన బీర కూరగాయలను ,టమాటా లను గుర్తించి న ఆయన వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.హాస్టల్ రూమ్ , తరగతి గదుల ను పరిశీలించారు , కలుషిత నీటి వలన అలెర్జీ కి గురైనట్లు కొందరు విద్యార్థులు ఆయన దృష్టికి తెచ్చారు.తక్షణమే అన్ని వసతులు మెరుగు పరచాలని, నాణ్యమైన సరుకులు మాత్రమే వాడాలని చెప్పారు. పరిస్థితి మారక పోతే అరెస్ట్ చేయిస్తానని వైస్ ప్రిన్సిపాల్ పై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జవహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



వాడపల్లి ఆర్టీఏ చెక్ పోస్ట్ పై ఏసీబీ దాడులు

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని వాడపల్లి సరిహద్దు వద్ద గల ఆర్టీఏ చెక్ పోస్ట్ పై బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. మూకుమ్మడిగా సుమారు 20 మంది వరకు అధికారులు ఆర్టీఏ చెక్ పోస్ట్ లోని రికార్డ్ లు తనిఖీ చేశారు.సుమారు రెండు గంటల పాటు జరిగిన తనిఖీ లలో లెక్కలో చూపని నగదు తోపాటు పలు అక్రమాల్లు బయట పడ్డట్లు తెలిసింది. రూ.86600 స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగినట్లైతే చట్టప్రకారం చర్యలు తీసునున్నట్లు అధికారులు తెలిపారు.తమ టోల్ ఫ్రీ నెంబర్ 1064ను సంప్రదించాలని కోరారు.పిర్యాదు దారుల వివరాలు రహస్యంగా ఉంచనున్నట్లు తెలిపారు.

న్యాయం చేయాలని సెల్ టవర్ ఎక్కిన మహిళ

నవతెలంగాణ-శాలిగౌరారం



ఓ మహిళ సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఘటన బుధవారం మండల కేంద్రంలోని జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... శాలిగౌరారం మండలం ఎన్జీ కొత్తపల్లి గ్రామానికి చెందిన సంకటి సత్తమ్మ తన వ్యవసాయ భూమిలో ఉన్న నాలుగు బోర్ల స్టాటర్లు అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పట్టుకొచ్చారని, వారిపై కేసు పెట్టింది. స్టాటర్లు ఇప్పించకుండా పోలీసులు నిర్లక్ష్యం చేయడంతో సెల్ టవర్ ఎక్కింది. రెండేండ్ల నుండి మమ్మల్ని, మా కుటుంబ సభ్యులను అనేక ఇబ్బందులు పెడుతూ, మా పంటలను నష్టం చేస్తూ ,దాడులు చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేసినప్పటికీ పోలీసులు వాళ్లపై చర్యలు తీసుకుంటలేరని తెలిపారు. సెల్ టవర్ ఎక్కి గంటసేపు ఎంతమంది వారించినా దిగకపోవడంతో పోలీసులు వచ్చి న్యాయం చేస్తామని చెప్పడంతో. సెల్ టవర్ దిగి మాకు న్యాయం చేయాలని ప్రాధాయపడ్డారు. పైకి పురుగుల మందు తీసుకుపోవటంతో తాగిందని అనుమానంతో ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఎస్ఐ సైదులు వివరణ

స్టాటర్లు తీసుకెళ్లినా వారిపై ఫిర్యాదు ఇచ్చిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వాళ్లపై ఎలాంటి నిర్లక్ష్యం చేయట్లేదని వివరణ ఇచ్చారు.

నిరుద్యోగులకు ప్రభుత్వం అండ :ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



నిరుద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం గ్రూపు 4 కు ఎంపికైన అభ్యర్థులు కరీంనగర్ జిల్లా పెద్దపల్లి లో జరిగే సీఎం కార్యక్రమంలో నియామక పత్రాలు తీసుకునేందుకు వెళుతున్న వారిని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వచ్చిన ఏడాది కాలంలోనే ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగులకు అండగా నిలిచామన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాసిల్దార్ హరిబాబు ఎంఈఓ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

హైదరాబాద్ రోడ్ లోని దేవతపల్లి స్టేజి వద్ద ఉన్న ఎస్టీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో గణిత శాస్త్రం పీజీటీ, జంతుశాస్త్రం జేఎల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కళాశాల ప్రిన్సిపల్ ఏ.శారద బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దరఖాస్తులకు అర్హులైన మహిళ అభ్యర్థులు ఈనెల ఏడవ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తిరిగి ఈ నెల 9వ తేదీన డెమో తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

విజయోత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం

- జెడ్పీ మాజీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగానికి పాల్పడుతుందని జెడ్పీ మాజీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి విమర్శించారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్ ఇప్పుడు తాము ఉద్యోగాలు ఇచ్చినట్టు రేవంత్‌రెడ్డి అబద్ధాల ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో కేసీఆర్ నల్గొండలో అభివృద్ధి కోసం ఇచ్చిన పనులకు నిధులను.. కొనసాగించాలన్నారు. నల్గొండలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి 250 కోట్లు, ఏఎంఆర్పి ప్రాజెక్టుకు 4000 క్యూసెక్కులు పారే విధంగా కాల్వ లైనింగ్ వెడల్పు, కోసం రూ.1500 కోట్లు కేటాయించాలన్నారు. నల్గొండలో ముఖ్యమంత్రిని కలిసేందుకు బీఆర్ఎస్ నాయకులకు అనుమతి ఇవ్వాలన్నారు.ఆరు గ్యారంటీల్లో ఏదీ అమలు కావడం లేదన్నారు. ఇక్కడి సంపదను ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల కోసం కప్పం కడుతున్నారన్నారు.. మంత్రులు సైతం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారన్నారు. గురుకులాలను భ్రష్టు పట్టిస్తున్నారని, అన్నం పెట్టలేని దుర్మార్గపు పాలన సాగిస్తున్నారి విమర్శించారు. యువత కోసం ఇస్తున్న నోటిఫికేషన్ ప్రకటనలు అన్ని తప్పుడు ప్రచారమే కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ తో ఇపుడు జాబ్స్ ఇచ్చి గొప్పలు చెప్పున్నారన్నారు. కేసిఆర్ ఇచ్చిన కాళేశ్వరం ద్వారా వచ్చే నీటితో కోక కోలా ఫ్యాక్టరీని సీఎం ప్రారంభం చేశారని తెలిపారు. కరెంటుకోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధాన్యం కొనడం లేదనానరు.మాజీ మంత్రి హరీశ్‌రావు మీద కేసులు పెట్టడం సరికాదన్నారు. ఒక క్రిమినల్ చక్రధర్ ఇచ్చిన పిర్యాదు తో కేసు పెట్టడం దుర్మార్గమన్నారు. ఇలాంటి కేసులు బీఆర్ఎస్‌కు కొత్త కాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లు గీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షుడు కటికం సత్తయ్య గౌడ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొర్ర సుధాకర్,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,మాజీ ఎంపీపీ, కరీం పాషా, నారబోయిన బిక్షం.. లోడంగి గోవర్ధన్..సింగిల్ విండో చైర్మన్ లు వంగాల సహదేవ రెడ్డి, దోటి శ్రీనివాస్,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ ఇవ్వండి సారూ..

- తొలగిస్తే మేము బతికేది ఎలా..?
- ఇద్దరి వృద్ధ మహిళల ఆవేదన

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం గర్నెకుంట గ్రామానికి చెందిన లకుమాల లింగమ్మ, కట్టే బోయిన ఎల్లమ్మ (77)ఏండ్లు వీరిని చూసేవారు కూడా ఎవరూ లేరు.ఎల్లమ్మ కు భర్త చనిపోయి ఐదేండ్లు అయ్యింది. అయితే అప్పట్లో గతప్రభుత్వ హయాంలో ఈమెకు ప్రభుత్వం నుంచి ఆసరా కార్డు కూడా మంజూరైంది.అయితే ఒకే ఒక్క నెల మాత్రమే పింఛన్ ఇచ్చారు. ఇప్పుడు ఐదేండ్లుగా పింఛన్ ఇవ్వడంలేదు. ఆతరువాత ఏమైందో ఏమో కానీ పింఛన్ నిలిపి వేశారు. ఎల్లమ్మకు ఎలాంటి భూమి లేకపోయినా వ్యవసాయ భూమి ఉందని చెప్పి పింఛన్ తీసేశారు. అదే గ్రామానికి చెందిన లకుమాల లింగమ్మ (80) ఏండ్లు.ఆమె పుట్టు అంధురాలు . ఆమెకు ముగ్గురు కొడుకులు ఇద్దరు అనారోగ్యంతో మృతి చెందారు. ఉన్న ఒక్క కొడుకు కూలి పనికి వెళ్లి తల్లిని పోషిస్తున్నాడు. కటిక పేదరికం అనుభ విస్తుంది. సదరం సర్టిఫికెట్ కోసం ఆరేండ్లు తిరిగినా ఆమెను ఎవరు పట్టించుకోలేదు. సర్టిఫికెట్ లేక ఎనిమిదేండ్లుగా పింఛన్ రావడం లేదు. ఇలా ఒక్కొక్కరిది ఒక్కో వ్యథ. ఇలా వేర్వేరు కారణాలతో పింఛను తీసేయడంతో వారి బతుకులు కష్టంగా మారాయి. ఇదీ పెద్దవూరలో పింఛన్?లు రద్దు చేసిన బాధితుల పరిస్థితి. కొత్త ప్రభుత్వంలో వీరిద్దరూ పింఛన్ కోసం ఎదురు సూస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే సంభందిత అధికారులు స్పందించి వీరికి ఆసరా పెన్షన్లు ఇప్పించాలని బుధవారం నవతెలంగాణతో తమ బాధలను విన్నవించారు.

నాకు ఐదేండ్లుగా ఒక నెల మాత్రమే పింఛన్ ఇచ్చారు.. కట్టే బోయిన ఎల్లమ్మ బాధితురాలు.. గర్నెకుంట..



నాకు ఐదేండ్లుగా ఒక్క నెల మాత్రమే పింఛన్ ఇచ్చారు. ఆసరా పింఛన్ కార్డు కూడా ఉంది.ఆ తరువాత వ్యవసాయ భూమి ఉందని సాకుతో గత ప్రభుత్వంలో తీసేశారు. ఎంతో మంది కార్యదర్శులకు, అధికారులకు తెలిపాం. పింఛన్ వస్తేనే నేను బతకగలను. కావాలంటే వచ్చి పరిశీలించండి. నాకు ఎటువంటి భూములు లేవు.. ఆస్తులు లేవు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం, సంబంధిత అధికారులు పింఛన్ ఇప్పించి నన్ను ఆదుకోవాలి.

నేను పుట్టు అంధురాలిని పింఛన్ ఇవ్వలేదు : లకుమాల లింగమ్మ బాధితురాలు.. గర్నె కుంట



నేను పుట్టు అంధు రాలును కులం మాదిగ నాకు సెంటు భూమి లేదు. ముగ్గురి కొడుకుల్లో ఇద్దరు 10 ఏళ్ల క్రితమే చనిపోయారు. ఉన్న చిన్న కొడుకు కూలి పనికి వెళ్లి నన్ను బతికిస్తున్నాడు.నాకు ఏ కొంచెం భూమి వున్నా బాధ పడేదానిని కాదు. ఎలాగైనా నాకు పింఛను ఇప్పించండి.పింఛనే నాకు జీవనాధారం.నాకు సదరం సర్టిఫికెట్ ఇప్పించి నన్ను కాపాడండి.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన అధికారుల బృందం

నవతెలంగాణ-అర్వపల్లి



మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలను కేంద్ర బృందం సభ్యులు ప్రసన్న నిస్సి జాను, మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి, డి ఈ ఓ అశోక్ పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు గాను కేజీబీవీ పాఠశాల నీటిలో మునిగిపోయి విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలకు నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూడడానికి అధికారులు సందర్శించి పరిశీలించారు. వారి వెంట మండల ఎంఈఓ బాలు నాయక్, పాఠశాల ఎస్ఓ నాగరాణి, పలువురు అధికారులు ఉన్నారు.

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

గురువారం | డిసెంబర్ 05, 2024 | www.navatelangana.com

మెనూ పాటించని వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

- హాస్టల్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణ పరిధిలోని ఎస్టి (బి) హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వసతి గృహం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ వార్డెన్ రెగ్యులర్‌గా హాస్టల్‌కి రాకుండా నెలకు ఒక్క రోజు మాత్రమే వస్తున్నాడన్నారు. అన్నం ముద్దలు ముద్దలుగా, నీల్ల చారు పప్పు వండి పెడుతున్నారని, 80 మంది విద్యార్థులకు కేజీ పప్పును మాత్రమే వండారన్నారు. వార్డెన్ నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారన్నారు.వార్డెన్ రాకపోవడంతో వర్కర్స్ ఇష్టనుసారంగా వ్యవహరిస్తున్నరన్నారు. బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని, ఉన్నతాధికారులు హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్,జానూ, రమణ, పవన్, సుమెన్, గోపి, గణేష్, చంద్ర శేఖర్, తథితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎస్పీ సాగునీటిని వెంటనే విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి

రైతులకు రబీ పంట పొలాలకు కాలువ ద్వారాసాగు నీటిని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీల పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదన్నారు. రైతులకు ఎకరానికి రైతు భరోసా ఇస్తానని చెప్పి చెప్పిన హామీని అమలు చేయలేదు అన్నారు. మరోవైపు రైతులు పండించిన ప్రతిదాన్యానికి రూ.500 బోనస్ చెల్లించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను మూడుసార్లు పెంచిందని రైతుపై రూ. 200 అదనపు



భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రైతుబంధుని ఇవ్వకుండా అదే రైతు బంధువుని రుణమాఫీగా మార్చిందన్నారు. వెంటనే రైతులకు బంధువులు అందజేయాలన్నారు. రైతులను పంటల సాగు కోసం ఎస్ఆర్ఎస్పీ సాగునీటి షెడ్యూల్ విడుదల చేసి వెంటనే నీటిని విడుదల చేయాలన్నారు. రైతు భరోసా రాకపోవడం చేత రైతులు నిరాశతో ఉన్నారని వెంటనే అమలు చేయాలని ఐకెపి కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలో వెంటనే డబ్బులు వేసే విధంగా అధికారులను ఆదేశించాలని ఆయన కోరారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి, చెరుకు యాగ లక్ష్మి, మండల కమిటీ సభ్యులు శివ, వెంకన్న, దేవరకొండ యాదగిరి, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

వార్డు ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయం

- మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి
- కౌన్సిలర్ బాషామియా ఆధ్వర్యంలో 1000 వాటర్ క్యాన్‌లు పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేట



వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి సేవలు అందించడం అభినదనీయమని మాజీమంత్రి, స్థానిక ఎమెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక 5వ వార్డులో కౌన్సిలర్ బాషామియా తనతల్లి ఖాజాబీ పేరుమీద ఆ వార్డు ప్రజలకు 1000 వాటర్ క్యాన్ల ఉచిత పంపిణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఓటువేసి గెలిపించిన ప్రజలకు ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిం చాలన్నారు. ఆదిశగా సేవ లందిస్తూ ఐక్యతను పెంచుతూ ప్రశాంత వాతావరణాన్ని పెంపొందించాలన్నారు. సుమెన్ పరిసర ప్రాంతమైన 5 వార్డు ప్రజలకు తాగునీటి సమస్య తీర్చేందుకు ఇటువంటి సేవా కార్యక్రమం చేపట్టిన కౌన్సిలర్ బాషా మియాను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కట్యారి వెంకట్ రెడ్డి, మంజుల, లక్ష్మి, ఉపేందర చారి, లింగయ్య, సైదిరెడ్డి, లక్ష్మణ్, కోటమ్మ, పార్వతమ్మ సుజాత, ఎల్లమ్మ, శేషమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాటం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-గరిడేపల్లి



బ్రిటిష్ కాలం నుండి నేటి వరకు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించి బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడులను తెచ్చి కార్పొరేట్ శక్తులకు లాభాలు రావడం కొరకు కార్మికుల పొట్టలు కొట్టి కార్పొరేట్ ఖజానా నింపేందుకు పని చేస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రములోని మేదరమెట్ల సీతరామయ్య భవన్‌లో బుధవారం సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నెమ్మాది మాట్లాడుతూ మోడీ మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత దూకుడుగా వ్యవహరిస్తూ వ్యవసాయ నల్ల చట్టాలను కొనసాగిస్తూ లేబర్ చట్టాలను కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో అధికారములోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం షెడ్యూల్ పరిశ్రమలలో పనీ చేసే కార్మికుల వేతన సవరణ ఒప్పందాన్ని అమలు చేయకుండా గత టీఆర్ఎస్ ప్రభుత్వం కంటే మరింత అన్యాయం చేశారని అన్నారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కేటగిరి వారీగా వేతనాలు ఇవ్వాలని నెమ్మాది కోరారు. ఈ నెల 7న సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా వర్క్ షాపు ఉంటుందని రానున్న కాలంలో జిల్లా వ్యాపితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు షేక్ యాకూబ్, రణపంగి కృష్ణ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ , సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

- ఎస్సై క్రాంతి కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని తుంగతుర్తి ఎస్ఐ ఆర్ క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మహిళల భద్రత, రక్షణ, సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఈ మేరకు ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని, ప్రతి నిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేక పోతున్నామని, మన వ్యక్తిగత సమాచారం అంతా బ్యాంక్ అకౌంట్, పాన్‌కార్డు, ఆధార్, పెన్షన్, పౌర సరఫరాల, వినియో గానికి సంబం ధించిన అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉందన్నారు. ఎలాంటి ఆపద సమయంలోనైనా సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా 100 కు ఫోన్ చేసి పోలీసుల, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది సతీష్, సైదులు, సాయికిరణ్, రవికుమార్, నాగరాజు, ప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, డైరెక్టర్లు వెంకటగోపాల్, నజీరుద్దీన్, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు, పాల్గొన్నారు.

అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని ప్రియదర్శిని కళాశాలలో అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక ది నోత్సవ కార్యక్రమం బు ధవారం స్థానిక కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకట చంద్ర మాట్లాడారు. లాటిన్ దేశంలో 1960లో నియంత రాఫెల్ ప్రజాపాలనకు వ్యతిరేకంగా విరాటన్ అనే సోదరీమణులు ఉద్యమించిన కారణంగా ఆ మహిళలను గొంతు కోసి చంపారన్నారు. 1981లో అంతర్జాతీయ హింస దినోత్సవం నుండి ఆలోచనలు వచ్చాయన్నారు. 1999 నవంబర్ 25లో ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం గుర్తించిందని అన్నారు. ఇటీవల కాలంలో ఎన్ని నూతన చట్టాలు వచ్చినప్పటికీ మహిళలు పసిపిల్లలు వృద్ధులు పై దాడులు పెరుగుతూనే ఉన్నాయన్నారు భారతదేశంలో మహిళలపై దాడులు పెరిగాయి అన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం మహిళా భద్రత లేని జాబితాలో చేరిందన్నారు ప్రభుత్వాలు బేటి బచావో మహిళా రక్షణ వంటి నినాదాలు తీసుకు వచ్చినప్పటికీ ఆచరణలో మాత్రం అమలు కావడం లేదన్నారు. ఇటీవల కాలంలో మహిళలపై దాడులు 86శాతం పెరిగాయని సిఆర్‌బి నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మహిళలు పనిచేసే చోట ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేయాలని ఆ నిబంధనలు ఉన్నప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు సృష్టికి మూలాధారమైన మహిళలపై దాడులు అరికట్టినప్పుడే ప్రశాంతమైన శాంతియుతమైన పరిస్థితులు ఏర్పడతాయి అన్నారు మహిళా భద్రతకు రక్షణకు ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చట్టాలను ఏర్పాటు చేసి వాటిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సూరేపల్లి ఝాన్సీ ప్రియాంక రేణుక శిరీష లక్ష్మి రిష్మి శైలజ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

వరదలకు నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందం పరిశీలన

నవతెలంగాణ-మఠంపల్లి



సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదలకు నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర విపత్తుల, అంచనా నిపుణుల బృందం బుధవారం పరిశీలించింది. కేంద్ర బృందం సభ్యుడైన ఏ ప్రదీప్ కుమార్ నేతృత్వంలో సందర్శించారు. మండలంలోని చౌటపల్లి వూరచెరువు, మండల కేంద్రంలోని మామిళ్ల చెరువు ప్రాంతాలను పరిశీలించారు. ప్రాంతాలలో వరదల వల్ల కొట్టుకుపోయిన చెరువు కట్టలను, రోడ్లను బృందం పరిశీలించింది. ఈసందర్భంగా వరదల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సభ్యులకు వివరించారు. ఈ బృందంలో పవన్ స్వరూప్ మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్,శివ చిదంబరం సీనియర్ సైంటిస్ట్,చీఫ్ సైంటిస్ట్ అజయ్ చౌరస్య,చీఫ్ సైంటిస్ట్ కె విజయకుమార్, ఈఎన్సీ ఇరిగేషన్ షేక్ ఇమామ్, పంచాయతీరాజ్ ఎస్ఎం సుభాని, ఆర్డీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ డి ఈ రామకిషోర్ ,ఆర్ అండ్ బి డి పవన్, తాసిల్దార్ మంగ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: గత ఆగస్టు 31 వ తారీఖున భారీగా కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతుల పొలాల పరిశీలనకు బుధవారం కేంద్ర బృందం పరిశీలన చేశారు. కేంద్ర బృందం పరిశీలకులు సిపి మోహన్ రావు ఆధ్వర్యంలో క్రీడా శాస్త్రవేత్త శ్రీనివాసరెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అతి వర్షాల వలన నష్టపోయిన రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని నారాయణపురం గ్రామంలో తెగిపోయిన ఊర చెరువు పనులను పరిశీలన చేశారు. రైతులతో మాట్లాడుతూ పంట నష్ట పరిహారం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు చంద్రశేఖర్ శిరీష రైతులు కాటూరి ఏసు ధనమూర్తి రాజేష్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డాక్టర్‌గా నాగరాజు నియామకం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన ఎనగందుల నాగరాజు ఇటీవల ప్రకటించిన డాక్టర్ పోస్టుల్లో డాక్టర్ పోస్టుకు ఎంపికయ్యాడు. ఈ మేరకు సీఎం చేతుల మీదుగా హైదరాబాదులో నియామక పత్రం అందుకున్నాడు. ఈయన ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి వరకు మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి పాఠశాలలో 8 నుండి 10వ తరగతి వరకు మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్ విద్య సర్వేల్లో చదివాడు. అనంతరం ఎంసెట్ వ్రాసి మంచిర్యాకుతో మేడ్చల్‌లోని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. అనంతరం కాంట్రాక్ట్ డాక్టర్గా విధులు నిర్వహిస్తూ నూతనకల్లు. ఏరియా ఆసుపత్రితో పాటు మోతేలో పనిచేస్తున్నాడు ప్రస్తుతం ఈయన నాగారం పీహెచ్సీలో డాక్టర్‌గా విధుల్లో చేరాడు డాక్టర్‌గా ఎంపిక కావడం పట్ల మిత్రులు శ్రేయోభిలాషులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా అశోక్

నవతెలంగాణ-నూతనకల్



ఇటీవల జరిగిన మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో బుధవారం ప్రకటించిన ఫలితాలలో మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన పసుల అశోక్ యాదవ్ అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించినట్లు తెలిపారు, ఇతను విద్యార్థి దశ నుండే ఎం.ఎస్.యుఐలో పనిచేస్తూ గతంలో యూత్ మండల అధ్యక్షుడిగా కొనసాగుతూనే ప్రస్తుతం కొనసాగించిన ఆన్ లైన్ ఓటింగ్‌లో కూడా అధిక మెజార్టీతో గెలవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా యల్లేశ్

నవతెలంగాణ-మద్దిరాల



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కూజా యల్లేష్, వైస్ ప్రెసిడెంట్‌గా దండపల్లి ఉమేష్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మా ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌కు మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు మరియు ఎన్నికల సహకరించిన మండల నాయకులకు కార్యకర్తలకు యూత్ కాంగ్రెస్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఓరుగంటి సత్యనారాయణకు నివాళులు

నవతెలంగాణ-తుంగతుర్తి



మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, తెలంగాణ ఉద్యమకారులు ఓరుగంటి సత్యనారాయణ ఇటీవల మరణించడంతో బుధవారం ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్నగౌడ్, ఉప్పుల నాగమల్లు, తిరుపతి ఉన్నారు.

కొమ్ము రాజమ్మ మృతి

- సంతాపం తెలిపిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-అర్వపల్లి



మండల కేంద్రానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమ్ము గోపాల్ సతీమణి కొమ్ము రాజమ్మ (సీపీఐ(ఎం) జాజిరెడ్డిగూడెం గ్రామ కార్యదర్శి కొమ్ము విజయ్ తల్లి) గుండెపోటుతో మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబీకులను పరామర్శించారు. సంతాపం ప్రకటించిన వారిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జే శ్రీను, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు శీగ వెంకన్న, సిగ శ్రీనివాస్, సంపత్ వెంకన్న, శ్రీగ రవి, గుండెబోయిన వెంకటేశ్వర్లు, దేవరకొండ యాదగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తా

- మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వ్యవసాయ మార్కెట్‌ను ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో అభివృద్ధిలో వెనుకబడి ఉందన్నారు. తాను వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఈనెల 7వ తేదీన సిరి ఫంక్షన్ హాల్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా పాలకవర్గం ప్రమాణం స్వీకారం చేయనున్నారని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ్యులు మందుల సామేలు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలన్నీ పూర్తి చేస్తున్నామని అందులో భాగంగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశామన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిందన్నారు. ఈ ఏడాది కాలంలో తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల నిమిత్తం రూ.1200 కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. ముఖ్యంగా రోడ్ల మరమ్మతులకు ప్రాముఖ్యత ఇస్తూ తిమ్మాపురం నుండి సంగెం, చిల్పకుంట్ల, నుండి నూతనకల్ వరకు రోడ్ల మరమ్మతులకు నిధులు విడుదల చేశారని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మెన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న,మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్. పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు సగ్గం నరసయ్య, భూక్య మధు నాయక్, కాంగ్రెస్ నాయకులు కలకోట్ల మల్లేష్, పొలెపాక అంజయ్య, మంగళపల్లి నాగరాజు, అబ్దుల్, అందే రామ్, అశోక్ యాదవ్, అక్కినపల్లి నరేష్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వీఓఏ ను విధుల నుంచి తొలగింపు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలులో వీఓఏ అక్రమాలు పాల్పడిందని గ్రామ రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశానుసారం బుధవారం డీఆర్‌డీఏ పీడీ అప్పారావు విచారణ నిర్వహించారు. వీఓఏ పద్మ గ్రామంలో రైతుల ధాన్యం కొనుగోలులో పూర్తి నిర్లక్ష్యం వహించి అక్రమాలకు పాల్పడిందని ధాన్యాన్ని ట్యాబ్‌లో నిర్వహణ రికార్డులు వంటి అంశాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహించి అక్రమాల పాల్పడిందని విచారణలో తెలింది. జిల్లా అధికారులు వీఓఏ పద్మను విధుల నుండి తొలగించారు.

క్రికెట్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి కైలాస్‌రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్ 17 క్రికెట్ పోటీల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి చింతల కైలాస్‌రెడ్డి పాల్గొని రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్టు బుధవారం స్కూల్ ప్రిన్సిపాల్ శ్వేత తెలిపారు. ఈ సందర్భంగా కైలాస్‌రెడ్డికి పూలబొకే అందజేసి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీ శ్రీశైలం, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

15 నుంచి సీపీఐ(ఎం) జిల్లా మహా సభలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

డిసెంబర్ 15, 16, 17 తేదీలలో జిల్లాలోని చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల పోస్టర్లను అంబేద్కర్ విగ్రహం ముందు ఆవిష్కరించి మాట్లాడారు. నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలను ప్రజలందరూ ఆదరించి జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శ వర్గ సభ్యులు సూదగని సత్య రాజయ్య , జూకంటి పౌలు, నల్ల మాస తులసయ్య,పిక్క గణేష్, మండల కమిటి సభ్యులు సంగీ రాజు, మిట్ట శంకరయ్య, యాదగిరి, గ్యర భాస్కర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

10న చేనేత పడుగుపేకల ఆత్మీయ సమ్మేళనం

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్

నవతెలంగాణ-రామన్నపేట



ఈనెల 10న హైదరాబాదులో నిర్వహించే చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళన సదస్సును చేనేత వృత్తిదారులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి ముషం నరహరి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని సిరిపురం గ్రామ సంఘం కార్యాలయంలో చేనేత కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేనేత కార్మికుల అధ్యయన యాత్ర కొనసాగిస్తున్నామన్నారు. ఈ అధ్యయన యాత్ర 2024 నవంబర్ 22న సహారా స్టేట్స్ దగ్గర జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహంనకు పూలమాల వేసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతా రాములు ప్రారంభించారన్నారు. ఈ యాత్ర వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, ఉమ్మడి మహబూబ్ నగర్, జనగామ జిల్లాలో యాత్ర కొనసాగిస్తూ చేనేత సహకార సంఘాలను సందర్శించి వృత్తిదారులు, కార్మికులతో చర్చించమన్నారు. పోరాడి సాధించుకున్న హాండ్ లూమ్ టెక్స్ టైల్ బోర్డు, హ్యాండీ క్రాఫ్స్ బోర్డు, ఐసిఐసిఐ హెల్త్ ఇన్సూరెన్స్, మహాత్మా గాంధీ బూనకర్ యోజన పథకంలను మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రద్దు చేశారని వారిమర్శించారు. గత ప్రభుత్వాలు చేనేత వస్త్రాలపై జీఎస్టి విధించలేదని, మోడీ ప్రభుత్వం జీఎస్టి విధించి, చేనేత వస్త్ర పరిశ్రమను చావు దెబ్బ తీశారని వారు ఆరోపించారు. గత యూపీఏ ప్రభుత్వం 2013-14 బడ్జెట్ లో 2000 కోట్లకు పైగా కేటాయించగా మోడీ ప్రభుత్వం కేవలం 200 కోట్ల రూపాయలు హాండ్ లూమ్ టెక్స్ టైల్ కు కేటాయించి చేనేతను కార్పొరేటీకరణ చేస్తున్నారన్నారు. మానవ సమాజ మనుగడలో ప్రజల గౌరవ ప్రతిష్టలను కాపాడేది చేనేత వస్త్ర పరిశ్రమేనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకుండా చేనేత పరిశ్రమను, చేనేత సహకార సంఘాలను మనుగడ లేకుండా కార్పొరేటీకరణ పేరుతో మొత్తం చేనేత వస్త్ర పరిశ్రమను భ్రష్టు పట్టించిందన్నారు. నేడు నేతన్నలు పని లేక ప్రభుత్వం ఆదుకోని పరిస్థితుల్లో దుర్భర జీవితాలను గడుపుతూ ఆకలి చావులకు బలి అవుతూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి తెలంగాణలో దాపురించిందని మరో ఆములను వ్యక్తం చేశారు. దీన్ని ఎదిరించడం కోసం చేనేత కార్మికులంతా సంఘటితమై పోరాటాలకు సిద్ధం కావాలని వారి పిలుపునిచ్చారు. చేనేత పరిశ్రమ కార్మికుల ఉపాధి, సంక్షేమ అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని, సంక్షేమ బోర్డుకు 1000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి చేనేత కార్మికునికి ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి సహాయం అందించాలని, త్రిఫ్ట్ పండు పథకాన్ని తిరిగి కొనసాగించాలని, నూలు, రంగుల సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలని వారు కోరారు. ఇల్లు లేని చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలని, ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, చేనేత రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలలో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత 11 సంవత్సరాల నుండి సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా పర్సనల్ ఇన్చార్జిలను నియమించి సహకార వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. తక్షణమే చేనేత పారిశ్రామిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి మరియు టెస్కోకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు. చేనేత పారిశ్రామిక సహకార సంఘాలలో నిలువ ఉన్న వస్త్రాలను రైతుల వద్ద దాన్యాన్ని కొనుగోలు చేసినట్లుగా కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వాలని కోరారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి చేనేత కార్మికులు ఏకమై పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం సలహాదారులు బడుగు శంకరయ్య, రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్కాల చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు బడుగు రమేష్, రాపోలు లత ప్రభాకర్, పున్న వెంకటేష్, మాజీ సర్పంచ్ మిర్యాల భాస్కర్, జెల్ల లక్ష్మి నారాయణ, పద్మశాలి సంఘం కార్యదర్శి రాపోలు రమేష్, డైరెక్టర్ అయిటిపాముల రంగయ్య, పున్న శ్రీనివాస్, బాలనర్సింహా, గంజి రామకృష్ణ, కొలను లక్ష్మణ్, అప్పం గోయెల్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు పున్న వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

వన దర్శినిపై విద్యార్థులకు అవగాహన



- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వనదర్శిని కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరై, మాట్లాడారు. విద్యార్థులకు ఆంజనేయ అభయారణ్యంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం, అడవులు పెంచడం ద్వారా కలిగే లాభాలను అటవీ శాఖ అధికారులు వివరించారు. విద్యార్థులు కూడా మొక్కలను పెంచడం ద్వారా కలిగే లాభాలను చిన్నతనం నుండే నేర్చుకోవాలని భావితరాలకు శ్వాస వాయువును అందించేది అడవులు మాత్రమే అని తెలిపారు. కృషి ఉంటే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులు కూడా కృషి పట్టుదలతో ముందుకు పోయి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమం రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ శోభా రాణి అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ, ఏసిపిలు రమేష్, రవికిరణ్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజరాణి, డిపిఓ సునంద, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని చౌటుప్పల్ ట్రాఫిక్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆంజనేయులు, యాదయ్య తెలిపారు. బుధవారం పట్టణకేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు 18 సంవత్సరాల వరకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. రీజినల్ ఇన్‌ఛార్జీ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాణం కన్నా విలువైనది ఏదీ లేదన్నారు. అంతకుముందు విద్యార్థులు శ్రీ చైతన్య స్కూల్ నుండి వలిగొండ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సతీశ్, కో ఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపాల్ శ్వేత, ఏఓ గోపి, పీఈటీ అయోధ్య, డీన్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతి విధ్వంసం కారణంగానే భూకంపాలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రకృతి విధ్వంసం కారణంగానే భూకంపాలు వస్తున్నాయని, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బెజాడి కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంభవించిన భూకంపాలపై నిపుణులైన శాస్త్రవేత్తలచే దర్యాప్తు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకృతి సిద్ధమైన అడవులను నరుకుతూ, అడ్డు అదుపు లేకుండా లేకుండా ఇంటింటికి బోరుతో భూగర్భం జల్లేడ పడుతూ విధ్వంసం సృష్టిస్తున్నారంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చలవిడిగా పెట్టుబడిదారీ, కార్పోరేట్ కంపెనీలకు దేశ వనరులను కట్టబెట్టే విధానాలలో భూమిని మొత్తం విధ్వంసం చేసే రసాయనాల వాడకం విపరీతంగా పెరిగిపోయిందని, భూమిని, వాతావరణాన్ని కలుషితం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టాలన్నారు.

15న జన జాతర బహిరంగ సభ

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య


నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఈనెల 15, 16, 17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభల సందర్భంగా 15న నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చినారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని చీమలకొండూరు గ్రామంలో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఐ(ఎం) నిరంతరం కార్మిక కర్షక వ్యవసాయ కూలీల వృత్తిదారుల సమస్యలపైన అనేక ఉద్యమాలు నిర్వహించి వారి హక్కుల కోసం వారికి అండగా నిలిచిందని అన్నారు. చీమల కొండూరు ప్రాంతంలో సాగునీరు లేక రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రధాన పంట అయిన పత్తిని పండిస్తే మద్దతు ధర మార్కెట్ లేక పెట్టిన పెట్టుబడులే ఎల్లక అప్పుల పాలతో అనేక అవస్థలు ఎల్లతీస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం బస్వాపురం ప్రాజెక్టు ద్వారా రాయగిరి చెరువును నింపి రాయగిరి చెరువు నుండి ఈ ప్రాంతానికి కాలువ ద్వారా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. పత్తి మార్కెట్ ను కూడా ఈ ప్రాంత గ్రామాల మధ్య ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. పార్టీ నిర్వహిస్తున్న జిల్లా మహాసభలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు తీసుకోబోతున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి బోడా ఆంజనేయులు, నాయకులు రావుల కిష్టయ్య, మంగ బుచ్చయ్య ఏగ్గె కొమరయ్య పల్లెర్ల సంజీవ, జిడికపల్లి బుచ్చయ్య, రావుల వెంకటయ్యలు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణ 10, 26వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్థానిక కౌన్సిలర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సానిటేషన్ సిబ్బందితో వార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పిచ్చి మొక్కలను మట్టి కుప్పలను 13 ప్రాంతాలలో గుర్తించిన వాటిని తొలగించి పరిశుభ్రపరిచారు.ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ. సంవత్సర కాలంలోనే వేలాది ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ పేద మధ్యతరగతి కుటుంబాలలో ఆనందం వెలుగు నింపిన ఘనత ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. వార్డ్ నోడల్ ఆఫీసర్ ప్రసాద్ కి మరియు వార్డ్ స్పెషల్ ఆఫీసర్ మంజుల గారికి సానిటేషన్ వర్కర్స్ కు ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో 26వ వార్డ్ కౌన్సిలర్ ఈరపాక నరసింహ వార్డు అధ్యక్షులు మొహమ్మద్ అమానతుల్లా బాలేశ్వర్ సార్ పిన్నింటి బలరాం రెడ్డి పాలడుగు శేఖర్ క్రాంతి రెడ్డి ఎమ్మెస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

అలాగే పట్టణంలోని 26, 22, 4, 10వార్డులలో చైర్పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ పి రామాంజుల రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు.

భగవద్గీత పఠన పోటీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రతి వ్యక్తి భగవద్గీత పఠనం చేసి తరించాలని, మండలంలోని శారాజీ పేట లో దేశంలోనే ప్రాముఖ్యత చెందిన భగవద్గీత స్తూప స్థాపకులు చినజీయరు స్వామి శిష్యులు, గట్టు వేణుగోపాల స్వామి అన్నారు. గీతా జయంతి సందర్భంగా శ్రీ రామకృష్ణ విద్యాలయంలో నిర్వహించిన భగవద్గీత పఠన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. వేణుగోపాల స్వామి, నర్మద దంపతులకు ధన్యవాదాలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్య బండిరాజుల శంకర్ వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, హేమలత, మౌనిక పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా శ్రవణ్ ప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మలరామారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నాగినేనిపల్లి గ్రామానికి చెందిన రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

వనభోజనంలో.. ఎమ్మెల్యే వేముల



నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం ముగింపు సందర్భంగా ఆదివారం నిర్వహించిన వనభోజనాల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అందరితో కలిసి వనభోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కొంపల్లి విజయనందం, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, జినుకుల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, గుత్త నరసింహారెడ్డి, బత్తుల కృష్ణ గౌడ్, కొంపల్లి సుదేష్, రామిణి రమేష్, తమ్మిశెట్టి సందీప్, ఉప్పు శ్రీను, ప్రకాష్, కొత్తమాసు నవీన్, కొంపల్లి నరసయ్య, ఎండి అక్రమ్, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, మోటె రమేష్, బెలీద విజయ్, తదితరులు ఉన్నారు.

అందుబాటులో ఉన్న వరి విత్తనాలు

చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 12 రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని బుధవారం సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఎరువులు 14-35-14, 28-28-0, 20-20-0 పొటాష్, జింక్ అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు కార్యాలయంలో సంప్రదించి కొనుగోలు చేయొచ్చని చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి తెలిపారు.

ఆందోల్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో బుధవారం ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా అమ్మవారికి అభిషేకములు నిర్వహించి ప్రత్యేక కుంకుమార్చన,సహస్రనామార్చన కార్యక్రమ ములు ఆలయ పర్యవేక్షణ అధికారి ఎస్. మోహన్ బాబు ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంవత్సరాల కాలంలో మునుగోడును మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో జీవించాలని పూజా కార్యక్రమములు నిర్వహించడం జరిగిందని కార్యనిర్వహణాధికారి ఎస్.మోహన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

100 శాతం సర్వే పూర్తి

నవతెలంగాణ-మోటకొండూరు

మండల కేంద్రంలోని సమగ్ర కుటుంబ సర్వే 100 శాతం దాదాపు పూర్తి కావచ్చిందని ఎంపీఓ చంద్రశేఖర్ అన్నారు మండలం లోని 20 గ్రామ పంచాయతీల 8630 గృహాలను ఆన్లై న్ డేటా ఎంట్రీ చేశామని సర్వేలో తమ పేర్లు పూర్తి వివరాలు ఇంకా నమోదు చేసుకోని వారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

భువనగిరిలో స్వల్ప భూకంపం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాలలో ఉదయము 7:29 గంటల సమయంలో సుమారు 10 సెకన్ల పాటు భూకంపం వచ్చింది. దీంతో ఇండ్లలో ఉన్న వస్తువుల కదలికలు జరిగాయి. ఈ విషయాన్ని ప్రజలు గమనించి భూకంపం వచ్చిన విషయం నిర్ధారించుకున్నారు. ఎలాంటి నష్టము వాటిల్లలేదు.

మాజీ సీఎం రోశయ్య మూడవ వర్ధంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్, డాక్టర్ కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి పురస్కరించుకొని, వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సొల్లేటి నాగభూషణం, సముద్రాల రవి, వెంకటేశు పాల్గొన్నారు.

మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మున్సిపల్ పరిధిలోని మహిళా సంఘ సభ్యులకు ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా కోటి 50 లక్షల రూపాయల చెక్కు, వీధివ్యాపారులకు 25 లక్షల 50వేల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు పరాశక్తి అని, మహిళలు అనుకుంటే ఏదైనా సాధ్యమని తెలిపారు. ఒక మహిళ వల్ల ఆ కుటుంబం మొత్తం బాగుంటుందని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీశైలం, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, ఎస్.నర్సింహా, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

వికలాంగులకు ఆరువేల పింఛన్ అమలుచేయాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

వికలాంగులకు ఆరువేల రూపాయల పింఛన్‌ను వెంటనే అమలుచేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సుర్వంగ ప్రకాశ్ డిమాండ్‌చేశారు. బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక చౌటుప్పల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు తుంగ భూపాల్‌రెడ్డి అధ్యక్షతన దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు పింఛన్ ఆరువేలకు పెంచుతామని హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు పింఛన్ పెంచకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్‌చేశారు. పింఛన్ల పెంపు కోసం డిసెంబర్ 10న ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహాధర్నా కార్యక్రమానికి వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి, కోశాధికారి కొత్త లలిత, ఉపాధ్యక్షులు పెట్టె శ్యామ్‌సుందర్, జిల్లా కమిటీ సభ్యులు కీసరి వెంకట్‌రెడ్డి, డివిజన్ ప్రధానకార్యదర్శి ఏర్పుల శివయ్య, అధ్యక్షులు సంజీవ శంకర్, మండల కార్యదర్శి రాగీరు యాదగిరిగౌడ్, నాయకులు బొంతల యాదయ్య, పోతగల్ల యాదమ్మ చామట్ల మహేశ్ పాల్గొన్నారు.

గుట్టలో సుదర్శన నరసింహ హోమం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భం గా కొండ పైన శ్రీ సుదర్శన నరసింహ హెూమం ను ఘనం గా నిర్వహించారు ఈ సందర్భంగా ఈఓ భాస్కర్ రావు మాట్లాడుతూ లోక కళ్యాణం తెలంగాణ రాష్ట్ర సుభిక్షం కు హెూమం నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంత రావు, అనువంశిక ధర్మకర్త నర్సింహ మూర్తి డీఈ ఓ దోర్బల భాస్కర్ ఏఈఓ గజ్వేల్ రఘు తదితరులు పాల్గొన్నారు

జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి


జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా. ఆధ్వర్యంలో ఈరోజు భువనగిరి పట్టణంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం.స్వర్ణ గిరి దేవాలయ దగ్గర. జై భీమ్ నూతన సబ్ కమిటీని తెలంగాణ రాష్ట్ర ఆటో జిల్లాఅధ్యక్షులు కొమ్ము జగదీష్ బాబు. జై భీమ్ జిల్లా గౌరవ అధ్యక్షులు. కర్తల శ్రీనివాస్.. ఆధ్వర్యంలో. నూతన సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. జై భీమ్ స్వర్ణ గిరి అధ్యక్షుడిగా ఎస్ కే నిజాం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ డ్రైవర్లు మరియు జై భీమ్ జిల్లా నాయకులు వెల్వెట్ల శ్రీనివాస్. గూడ నర్సింగ్ రావు.పోకల దశరథ. యాట మధు. మజీద్ గోపి శ్రీను, బాసాని నవీన్, తునికి శ్రీకాంత్, పాశం రాజు, పొట్ట నరేష్, తుమ్మల ఆంజనేయులు, రంగస్వామి. బోడ యాదగిరి, బొట్టు జనగాం మధు, సుధాకర్, మట్టి శేఖర్, బుచ్చి, ఇనబోయిన నరసింహ్మ, బిక్షపతి, కొంగల అశోక్ పాల్గొన్నారు



7న రాష్ట్ర వ్యాప్త ఆటోల బంద్

- విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 7న ఒకరోజు జరిగే రాష్ట్ర వ్యాప్త ఆటో, క్యాబ్ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. బంద్‌కు సంబంధించిన గోడపత్రికలను బుధవారం ఆటో కార్మికులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. గత సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12వేలు మరియు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారనీ, అధికారంలోకి వచ్చి నేటికీ సంవత్సరం గడుస్తున్నప్పటికీ నేటికీ ఇచ్చిన హామీను అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ప్రయాణికులు ఎవ్వరు ఆటోలు ఎక్కకపోవడంతో ఆటో కార్మికుల కుటుంబాలు గడవడం చాలా కష్టంగా ఉందని ఆయన అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి ప్రతి నెల ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నెలకు 10 వేలు ఇచ్చి ఆదుకోవాలని, రవాణా రంగా కార్మిక కోసం సంక్షేమ ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని, యాక్సిడెంట్ బీమా 10 లక్షలు చెల్లించాలని, ఆటోలకు రాష్ట్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించాలని, 50 సంవత్సరాల పైబడిన డ్రైవర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే బంద్ ను యాదాద్రి భువనగిరి జిల్లాలో జయప్రదం చేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్ ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు తారాల ఉపేందర్, ఎడ్ల నరేష్, కొత్త కృష్ణ, మంత్రి శివ, నాగరాజు, రమేష్, మాటూరి శ్రీను, ఎండీ చాంద్, బాలు, కుమార్, సాయి, శ్రీను, రాములు, నర్సింహా లు పాల్గొన్నారు.

రోశయ్య చిత్రపటానికి నివాళులు



నవతెలంగాణ-క్లాక్‌టవర్

తమిళనాడు మాజీ గవర్నర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొనిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యాలయంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు ఇతర ప్రముఖులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు కోటగిరి దైవదీనం ,జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్, అదనపు కార్యదర్శి నాల్ల వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలు , జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి సేవాదళ్ చైర్మన్ వీరెల్లి సతీష్ జిల్లా సంఘం మాజీ అధ్యక్షుడు వీరెల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోండి



నవతెలంగాణ-నకిరేకల్

ప్రజలు ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై మాట్లాడారు. శ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి మంగళ శాసనముల మధ్య నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసింది దేవాలయ చైర్మెన్‌గా గుండ వెంకటయ్య, ధర్మకర్తలుగా కైరం కొండ వెంకటేశ్వర్లు, బొబ్బల శేఖర్ రెడ్డి, కాసర్ల లక్ష్మి, కూరెళ్ళ ముత్తయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రజిత శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, ఆలయ పూజారి కారంపూడి లక్ష్మీనరసింహచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

రహదారిపై కరువైన బస్ షెల్టర్లు

- ప్రయాణికులకు తప్పని తిప్పలు

నవతెలంగాణ-మునగాల

జాతీయ రహదారి వెంట వున్న గ్రామాల్లో బస్ షెల్టర్లు కరువయ్యాయి. దీంతో ప్రయాణీకులు రోడ్డు వెంట తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి విస్తరణ తర్వాత ప్రయాణీకుల కష్టాలు మరింత అధికమయ్యాయి. విస్తరణకు ముందు రోడ్డువెంట చెట్లు, చిన్న చిన్న దుకాణాల ముందు ప్రయాణీకులు సేదతీరేవారు. విస్తరణ సమయంలో రోడ్డు వెంట ఉన్న చిన్న చితక మహా వృక్షాలను తొలగించటంతో ప్రస్తుతం వారికి నిలువ నీడ లేకుండా పోయింది. హైదరాబాదు, విజయవాడ, కోదాడ, సూర్యాపేట వంటి పట్టణ ప్రాంతాలకు ఇతర గ్రామాలకు వెళ్ళాలంటే రోడ్డు మీద నిలబడి జాగారం చేయాల్సిందే. ఎండాకాలంలో ఎండలకు, వానాకాలంలో వానలకు తడుస్తూ తిప్పలు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలకు రోడ్డు వెంట కనీసం సౌకర్యాలు



లేక ఇక్కట్లు పడుతున్నారు. టాయిలెట్లు లేక బాధలు పడుతున్నారు. మంచి నీటి వసతి లేదు. మునగాల మండల కేంద్రానికి ప్రతి నిత్యం చుట్టు పది గ్రామాల ప్రజలు వస్తుంటారు. వృద్ధులు, వికలాంగులు కూర్చు నేందుకు ఎక్కడ కూడా జానెడు జాగా లేదు.బస్సుల కోసం ప్రయా ణీకులు ఎంతసేపైనా రోడ్డు వెంట నిలబడటమే.జాతీయ రహదారి వెంట ప్రయాణం ప్రజలకు నరక యాతనగా మారింది.మండల ప రధిలోని జాతీయ రహదారి వెం ట పది బస్ స్టాప్ లు వున్నాయి ఎ స్టేజీ లో కూడా బస్ షెల్టర్లు లేవు. గుత్తేదారు రహదారి వెంట బస్ షెల్టర్ల నిర్మాణం చేపట్టక పోవడం పట్ల వివిధ గ్రామాల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ విస్తరణ జరిగి 15సంవత్స రాలు దాటుతున్నా రోడ్డు వెంట ప్రజలు ఇబ్బందులు పట్టించుకు నే వారే లేరని ప్రజలు మండి ప డుతున్నారు.పాలకులు ఎందరు మారినా తమ ప్రయాణ కష్టాలు తీరటం లేదని పలువురు ఆవేదన ను వ్యక్తం చేస్తున్నారు.ప్రయాణీ కులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బస్ షెల్టర్లు ఏర్పాటు చే సే విధంగా చర్యలు తీసుకోవాల ని పలు గ్రామాల ప్రజలు కోరుతు న్నారు.

గీతకార్మికులందరికీ బైకు, సేఫ్టీ మోకులివ్వాలి



- కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు

నవతెలంగాణ-రామన్నపేట

గీత వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న ప్రతి గీత కార్మికునికి బైక్, సేఫ్టీ మోకులు ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భావండ్లపల్లి బాలరాజు, మండల కార్యదర్శి పులి బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘం ముఖ్య నాయకుల సమావేశం నాయకులు కూనూరు మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేట మండలంలో 1200 గీత కార్మికుల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వీరి ఉపాధి మెరుగు పడే విధంగా ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో గీత కార్మికులకు ఇబ్బంది కలగకుండా తాటి ఈత చెట్లు పెంచడానికి ప్రతి గ్రామానికి 5 ఎకరాల భూమి కేటాయించాలని, తాటి చెట్టు పైనుంచి పడి మరణిస్తే మెడికల్ సర్టిఫికేట్ పాత పద్ధతిని అమలుపరిచి, 50 సంవత్సరాలు నిండిన వ్యక్తులకు వెంటనే పింఛన్ మంజూరు చేయాలని, కొత్త సభ్యత్వాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సంఘం మండల కోశాధికారి మునుకుంట్ల లేనిన్, లగ్గాల స్వామి, పలుసం కిష్టయ్య, పబ్బు వెంకన్న, గుండాల సుందర్, పబ్బు గంగాధర్, చెరుకు శంకరయ్య, గడ్డమీది సత్తయ్య తదితరులు ఉన్నారు.



పాలడుగు లక్ష్మయ్య మృతికి ఎమ్మెల్యే సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందంపల్లి గ్రామానికి చెందిన పాలడుగు లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనకు ఇంటింటి సర్వే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని పట్టణంలో ఆశా కార్యకర్తలు కుష్టి వ్యాధి (లెప్రసీ) నిర్మూలన కొరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు.ప్రతి వార్డులో జనాభా ప్రతిపాదికన ఒక రోజుకు 20 నుండి 25 కుటుంబాలను ఆశలు కలుస్తారు.మండలంలోని శారాజీపేట, పిహెచ్సిసి పరిధిలో తెల్ల మచ్చల నిర్మూలనలో భాగంగా సర్వే నిర్వహిస్తున్నారు.

ప్రపంచ వికలాంగుల దినోత్సవం

నవతెలంగాణ-మఠంపల్లి

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఎంపీపీఎస్ మఠంపల్లి ఐఈఆర్‌సి సెంటర్ మఠంపల్లి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.వెంకటాచారి, ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలానా, కిరీటం, బి.రాధమ్మ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దివ్యాంగులకు క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

మహాసభకు ఒకే కుటుంబం నుంచి నలుగురు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలో జరుగుతున్న సిపిఎం జిల్లా 21వ మహాసభలకు ఒకే కుటుంబం నుంచి నలుగురు ప్రతినిధులుగా హాజరయ్యారు. చిట్యాల మండలానికి చెందిన జిల్లా కమిటీ సభ్యులు జట్ట నగేష్, అతని సతీమణి సరోజన, కుమారుడు జట్ట రమేష్, సోదరుడు జిట్ట స్వామి లు హాజరైనారు. జట్ట నగేష్ సరోజన జిల్లా కమిటీ సభ్యులు ఉండగా దానిద్వారా ప్రతినిధిగా కుమారుడు జిట్ట రమేష్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కావడంతో సంఘం తరఫున ప్రతినిధిగా సోదరుడు జిట్ట స్వామి మండల కమిటీ సభ్యుడుగా ఉండడంతో పార్టీ తరపున ప్రతినిధిగా హాజరయ్యారు. ఓకే ఓకే కుటుంబం నుంచి నలుగురు కుటుంబ సభ్యులు మహాసభకు హాజరు కావడం విశేషం.

కొండ రఘు చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని 16 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ శంకర్ గౌడ్ సోదరుడు కొండ రఘు గౌడ్ దశదినకర్మ మంగళవారం బుధవారం జరిగింది .ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొండ శ్రీను గౌడ్, అబ్బగొని వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు నరసింహ స్వామి, యాదగిరి, నక్షత్, వెంకటేష్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

యూటీఎఫ్ మహాసభలకు 25 వేల సహాయం

నవతెలంగాణ-నాంపల్లి

ఈనెల 28, 29, 30 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)2024, 6వ రాష్ట్ర మహాసభలకు భోజన ఏర్పాట్ల కోసం నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాసరావు 25 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. యుటిఎఫ్ నాయకులు ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న సీనియర్ సంఘ సభ్యులు రంజాన్ పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది..!

నవతెలంగాణ-పెద్దవూర

దాతల సహకారం అభినందనీయమని,వారి సహాయం మరువలేనిదని పొట్టే వానితండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలలో దాతలు విద్యార్థుకు ఇచ్చిన టై,బెల్టు,బ్యాడ్జి లను అందించి మాట్లాడారు.గ్రామానికి చెందిన రమావత్ రక్షిత్ బాబు వారి తండ్రి నాగేశ్వర్ రావు జ్ఞాపకార్థం రక్షిత్ బాబు తాతయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు, రమావత్ రామకోటి చేతుల మీదుగా 10,వేల రూపాయలు వ్యయం తో విద్యార్థులనకు టై, బెల్టు, బ్యాడ్జి, గుర్తింపు కార్డు లను ఉచితంగా పంపిణి చేయడం హర్షించ దగిన విషయం అని అన్నారు. ఇలాంటిదాతలు ముందుకు వచ్చి విద్యార్థులకోసం సాయం అందించినందుకు పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంల ఉపాధ్యాయురాలు సంధ్య, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

9న ప్రగతి భవన్ ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునుగోడు

గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో గొర్రెల మేకల పెంపకందారుల పలు సమస్యలను పరిష్కరించాలని ఈనెల 9న ప్రగతి భవన్ ముట్టడిని జయప్రదం చేసేందుకు వేలాదిగా తరలిరావాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వాలు నిధులు కేటాయించకుండా వృత్తిదారులను కాపాడుకోవడంలో ప్రభుత్వాలు విఫలమైన మండిపడ్డారు . గొర్రెల మేకల పెంపకందారుల ను ఆదుకునేందుకు గొర్ల కోసం డిడి తీసిన లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న గొర్ల యూనిట్లను లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు.

వికలాంగులకు రూ.6వేల పింఛన్ అమలు చేయాలి

- డిసెంబర్ 10న చలో హైదరాబాద్
- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక చౌటుప్పల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీఓ ఆఫీస్ ముందు దీక్ష, వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ డివిజన్ కమిటీ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తుంగ భూపాల్ రెడ్డి అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయం ముందు బుధవారం దీక్ష నిర్వహించి ఆర్డీఓ వి.శేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్పిఆర్డీ జిల్లా అధ్యక్షులు స్వరూపంగా ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వికలాంగుల పెన్షన్ రూ.6000కు పెంచుతామని సంవత్సర కాలం గడుస్తున్న ఇంతవరకు దురదృష్టకరమని ఆవేదన వ్యక్త చేయడం జరిగింది.2016 వికలాంగుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయడం కోసం వెంటనే మార్గదర్శకాలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పెన్షన్ పెంపు కోసం డిసెంబర్ 10 న ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నా కార్యక్రమానికి వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి జిల్లా కోశాధికారి కొత్త లలిత జిల్లా ఉపాధ్యక్షులు పెట్టే శ్యాంసుందర్ జిల్లా కమిటీ సభ్యులు కీసర వెంకటరెడ్డి చౌటుప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏర్పుల శివయ్య గౌరవ అధ్యక్షులు సంజీవ శంకర్ చౌటుప్పల్ మండల కార్యదర్శి రాయగిరి యాదగిరి మండల నాయకులు బొంతల యాదయ్య,పోతగల యాదమ్మ, చామట్ల మహేష్,వెలువర్తి నరసింహ, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

జీవో 317 ను సవరించాలి

నవతెలంగాణ-చింతపల్లి

జీవో 317ను సవరించి బాధితులకు న్యాయం చేయాలని లోని నిబంధనలకనుగుణంగా ఉన్న భార్యాభర్తలు, ప్రాధాన్యత కేటగిరీలు, పరస్పర బదిలీలు మాత్రమే చేయాలని నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీవో నెంబరు 243,244,245 జారీ చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) అసంతృప్తి వ్యక్తంచేసింది. బుధవారం టీఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ మాట్లాడుతూ జీవో 317 లోని అసంబద్ధమైన నిబంధనల కారణంగా పలువురికి నష్టం వాటిల్లిందని, వాటిని సవరించి వారికి న్యాయం చేయాలని గత మూడేళ్ళుగా పోరాడుతున్న సందర్భంలో బాధితులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటుచేసిందని పేర్కొన్నారు.సబ్ కమిటీ ఆరు నెలలపాటు శోధించి సాధించింది ఏమిటంటే గత ప్రభుత్వం చేసిన పనిని ఆమోదించటం మినహా ఏమి చేయలేకపోయిందని పేర్కొన్నారు. స్థానికత ఆధారంగా బదిలీలు చేసి బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఏడుగురు బంగారం దొంగలు రిమాండ్

నవతెలంగాణ-చిలుకూరు

బంగారం దొంగతనం చేసిన ఏడుగురు దొంగలను బుధవారం రిమాండ్ చేసినట్లు చిలుకూరు ఎస్ఐ సురభి రాంబాబు తెలిపారు. బాధితులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 10న రాత్రి బస్సులో నల్లగొండ నుండి చిలుకూరు మండలం జానకి నగర్ గ్రామానికి దీపావళి పండుగ సందర్భంగా బర్నవత్ వసంత భర్త వీరేష్ పిల్లలతో కలిసి వస్తున్నారు. ఈ క్రమంలో బస్సు సీతారాంపురం స్టేజి వద్దకు వచ్చిన తరువాత ఆమె బ్యాగ్‌లో ఉన్న ఐదు తులాల బంగారం మూడు చైన్లు రింగులు దొంగతనానికి గురైనట్లు భావించి అదే రోజు చిలుకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. బుధవారం వాహనాల తనిఖీలో భాగంగా కవితా జూనియర్ కళాశాల వద్ద తనిఖీ నిర్వహిస్తుండగా మిర్యాలగూడ నుండి వస్తున్న బస్సును ఆపి తనిఖీ చేయగా అనుమాన స్పదంగా ఉన్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారు. ఐదు తులాల బంగారం స్వాధీనం చేసుకున్నట్లుగా ఎస్సై తెలిపారు. ఏడుగురు దొంగలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలానికి చెందినవారుగా గుర్తించారు. తమ్మిశెట్టి వాణి. గుంజ గిడ్డన్న. వేముల జ్యోతి. వేముల బాల వెంకటస్వామి. వెల్ల చిన్న. వీరగండ్ల సరోజనమ్మతోపాటు 16 సంవత్సరాల బాలుడు ఉన్నట్లు తెలిపారు వీరిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.

మచ్చలేని ప్రజా నాయకుడు హరీశ్‌రావు

- రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ



నవతెలంగాణ-మర్రిగూడ

మచ్చలేని ప్రజా నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావు అని మండల రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎలాంటి విచారణ చేయకుండా కుట్రపూరితంగానే హరీశ్ రావు పై ఫోన్ ట్యాంపరింగ్ కేసు నమోదు చేయడం సమంజసం కాదన్నారు.అబద్ధపు హామీలపై పట్టం కట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశ్నల జల్లు కురిపిస్తున్న హరీశ్‌రావును ఎదుర్కొనలేక ప్రభుత్వం ఇలాంటి దాడులకు పాల్పడుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ వెన్నంటే ఉండి అహర్నిశలు తన వంతు కృషి చేసిన నాయకుడు హరీశ్‌రావు అని అన్నారు.బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వ దారులను సహించబోమని సభ్య సమాజం ఇది గమనిస్తుందని పేర్కొన్నారు.ఇటీవల రేవంత్ రెడ్డి స్వగ్రామంలో రేవంత్ రెడ్డి,అతని సోదరుల అవినీతి ఆగడాలపై ఒక మాజీ సర్పంచ్ చేసిన ఆరోపణలపై పోలీసులు ఏ మేరకు విచారణ చేశారో తెలుపాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్,హరీష్ రావుది చెరగని ముద్ర అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శివన్నగూడ ఎఫ్ ఎ సి ఎస్ చైర్మన్ బాలం నరసింహ,ఆ పార్టీ మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి,అంగోత్ లక్ష్మయ్య,నరేష్,సత్తయ్య పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన బీఆర్ఎస్వీ నాయకులు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

బీఆర్ఎస్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలను సందర్శించారు. గురుకుల బాట జిల్లా ఇంచార్జి తుంగ బాలు బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ మాట్లాడుతూ అద్దె భవనం కావడం వల్ల కొంత విద్యార్థులకు ల్యాబ్ విషయంలో కానీ తరగతి గదుల విషయంలో కానీ అసౌకర్యంగా ఉందని తెలిపారు. గురుకుల పాఠశాలలో త్రాగునీరు ఫిల్టర్ వాటర్ కోసం ఆర్వో ప్లాంట్ ఉన్న పని చేయకపోవడం,పెరిగిన మెస్,కాస్మోటిక్ చార్జీల ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై పోరాడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి విద్యార్థి నాయకులు దుబ్బాక ఆకాష్ రెడ్డి బీఆర్ఎస్వీ చౌటుప్పల్ మున్సిపాలిటీ కోశాధికారి ఫరాన్, కోల శేఖర్, నోముల సుకుమార్ రెడ్డి, గంగాదేవి శివ, రాజు, నవీన్, ప్రవీణ్ కుమార్, రవి, సురేష్, కమలాకర్ ,శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆత్మబంధు పేదల పాలిట వరం..!



- ప్రజాసేవే నా లక్ష్యం అంటున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర

నేనున్నానంటూ భరోసా కల్పించి,అండగా వుంటూ అన్ని విధాలా ఆదుకుంటా-మీ సేవకై ఎల్లప్పుడూ పరితపిస్తాను అంటూ బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి బడుగు బలహీన వర్గాల ప్రజలకు భారోసా కల్పిస్తున్నారు.నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పలు మండలాల పరిధిలో గల వివిధ గ్రామాల్లో నివసించే నల్లకంటి లక్ష్మమ్మ,పెద్దవూర మండలం, నాగార్జునసాగర్ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ, కర్ణ కలమ్మ, పెద్దవూర మండలం, తమ్మడపల్లి గ్రామం, చాపల కృష్ణమ్మ, అనుముల మండలం, ఇబ్రహీంపేట, జటావత్ సేవనాయక్ తిరుమలగిరి సాగర్ మండలం పిల్లిగుండ్ల తండా,గోపోజి మేరి నిడమనూరు మండలం తుమ్మడం గ్రామం, ధనావత్ అలివేలు త్రిపురారం మండలం లోక్యతండా, గోరివెంటల వెంకటమ్మ,త్రిపురారం మండలం, కంపసాగరం గ్రామాలలో స్వర్గస్తులు అయ్యినారని తెలియగానే వారి కుటుంబాలకి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన ఆత్మబంధు కార్యక్రమంలో భాగంగా ఒక్కోక్క కుటుంబానికి 100 భోజనాలు చొప్పున 700 ల భోజనాలు తన సొంత ఖర్చులతో పంపించారు. ఆర్దికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన ఆత్మబంధు ఎల్లప్పుడు అండగా ఉంటుందని పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు.సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ ఆత్మబంధు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.

ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా కన్వీనర్ గా శ్రీనివాస్



నవతెలంగాణ-మర్రిగూడ

ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా కన్వీనర్ గా మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సిరిపంగి శ్రీనివాస్ నియమితులయ్యారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మెన్ కార్యాలయంలో చైర్మెన్ బోడ స్వామి చేతుల మీదుగా ఆయన సంబంధిత నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పైన నమ్మకంతో తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మెన్ నాగారి ప్రీతం కు,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పెరిక ఆంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షులు పెరిక హరిప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్,జిల్లా నాయకులు కుడుతల నాగరాజు,పెరమాండ్ల నరేష్ పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు రగ్గులు పంపిణీ



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

కస్తూర్బా గాంధీ హాస్టల్ విద్యార్థులకు, గిరిజన బాలుర వసతి గృహ, బీసీ బాలుర వసతి గృహ విద్యార్థులకు నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ బహూకరించిన రగ్గులను బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిసిసి కార్యదర్శి కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మెన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డిలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలికాలంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకూడదని ఆలోచనతో ఎమ్మెల్యే జైవీర్ విద్యార్థులకు తన సొంత ఖర్చులతో నియోజకవర్గంలోని అన్ని వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ రగ్గులు పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కలసాని చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్ రెడ్డి, యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మేరావత్ ముని నాయక్, జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ, శాగం రాఘవరెడ్డి, పగడాల సైదులు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుముల అంజి, జటావత్ లాలూ నాయక్, మత్స్యకార సంఘం చైర్మెన్ పిట్టల కృష్ణ, బాలునాయక్, బాలునాయక్, వెంకన్న పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ డివిజన్‌లో విద్యుత్ శాఖ పనులు వేగవంతం

- డీఈ వెంకట కృష్ణయ్య

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర భారీ నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు విద్యుత్ శాఖ ఉన్నత అధికారుల సహకారంతో హుజూర్‌నగర్ విద్యుత్ శాఖ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా నడుస్తున్నాయని హుజూర్నగర్ విద్యుత్‌శాఖ డీఈ వెంకట కృష్ణయ్య తెలిపారు. నియోజకవర్గంలో గృహ వినియోగదారుల కనెక్షన్స్ 88,254 అగ్రికల్చర్ 43402 అదేవిధంగా కోదాడ నియోజకవర్గంలో గృహ వినియోగదారులు 94076 అగ్రికల్చర్ కనెక్షన్స్ 40,907 ఉన్నాయన్నారు. 100లోపు యూనిట్లు ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు 17,570 మంది ఉన్నారని, నాయీ బ్రాహ్మణులు, రజక వినియోగదారులు 3035 మంది ఉన్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్ డివిజన్ మఠంపల్లి మండలం బక్క మంత్ర గూడెంలో రూ.2.5 కోట్లతో 33/11 సబ్ స్టేషన్ పనులు జరుగుతున్నాయని కోదాడ డివిజన్లో బాలాజీ నగర్ వద్ద రూ.2.5 కోట్లతో నూతన సబ్ స్టేషన్‌లో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. హుజూర్నగర్ డివిజన్ మఠంపల్లి మండలం చెన్నాయపాలెంలో నూతన సబ్ స్టేషన టెండర్ ప్రక్రియ జరుగుతుందన్నారు అదేవిధంగా మునగాల మండలం బరకత్ గూడెం సబ్ స్టేషన్కు నిధులు మంజూరు అయ్యా అన్నారు గరిడేపల్లి మండలం రామచంద్రాపురం మరియు పాలకీడు మూసి ఒడ్డు సింగారం కోదాడ మండలం కూచిపూడి చిలుకూరు మండలం కొండాపూర్ లో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణం కోసం స్థల సేకరణకు అనుమతుల కోసం ప్రపోజల్స్ పంపించినట్లు తెలిపారు. ఆరు కోట్ల నిధులతో మఠంపల్లి మండలం బిల్యానాయక్ తండ సబ్‌స్టేషన్ పాలకీడు మండలం ఆలింగాపురం సబ్‌స్టేషన్ మేళ్లచెరువు మండలం, కందిబండ సబ్ స్టేషన్ల సామర్థ్యం 5ఎంవీఏ నుండి 8ఎంవీఏ మేళ్లచెరువు మండలం కందిబండ సబ్ స్టేషన్లు 5 ఎంవిఏ నుండి 8 ఎంవీఏ పీటీఆర్ చిలుకూరు మండలం బేతవోలు 5 ఎంవీఏ నుండి 8 ఎంవీఏకు పెంచడం జరిగింది అన్నారు. పనులు పూర్తయ్యాయన్నారు. అదేవిధంగా హుజూర్నగర్ సబ్ డివిజన్లో పొనుగోడు అనుములగూడెం ముకుందాపురం గ్రామాలలో 5 ఎంవీఏ నుండి 8ఎంవీఏ సామర్థ్యం పెంపు పనులు జరుగుతున్నాయి అన్నారు. తిమ్మారెడ్డి గూడెం బూరుగడ్డ సబ్ స్టేషన్లలో 3.15 నుండి 5 ఎంవీఏ సామర్థ్యం పెంపుకు పనులు జరుగుతున్నాయి అన్నారు.



కోదాడ సబ్ డివిజన్‌లో రేపాల సబ్ స్టేషన్‌లో 5 ఎంవీఏ సామర్థ్యం పనులు జరుగుతున్నాయన్నారు హుజూర్నగర్ సబ్ డివిజన్లో గరిడేపల్లి మండలం గడ్డి పల్లిలో 5ఎంవీఏ సామర్థ్యం ట్రాన్స్ఫార్మర్ మంజూరైనదని పనులు చేపట్టాలన్నారు కోదాడ సబ్ డివిజన్లో కొత్తగా 3.5 ఎంవీఏ మంజూరైనదని పనులు జరుగుతున్నాయి అన్నారు హుజూర్నగర్ మండలం వేపల సింగారం పోనుగోడు సబ్ స్టేషన్లలో 5 ఎంవీఏ నుండి 8 ఎంవీఏ సామర్థ్యం పెంపుకు కోదాడ సబ్ డివిజన్లో 3.15 ఎంవీఏ నుండి 8 ఎంవీఏ సామర్థ్యం పెంపునకు కోదాడ సబ్ డివిజన్లో 3.15ఎంవీఏ నేలమరిలో 5ఎంవీఏ నుండి 8 ఎంవీఏ పెంపునకు ప్రపోజల్స్ పంపించడం జరిగిందన్నారు దర్శించర్ల నుండి ముకుందాపురం వరకు 6.7 కిలోమీటర్ల పొడవు 33 కెవి లైన్ పనులు మరియు కోదాడ సబ్ డివిజన్లో రేపాల నుండి అనంతగిరి 2 కిలోమీటర్లు మరియు శాంతినగర్ నుండి చనుపల్లి 11 కిలోమీటర్లు పనులు పూర్తయ్యాయన్నారు తిరుమలగిరి నుండి రేపాల 6 కిలోమీటర్ల పనులు జరుగుతున్నాయన్నారు కల్మల చెరువు నుండి ఏడు కిలోమీటర్లు కీతవారిగూడెం ఆరు కిలోమీటర్లు నూతనకల్లు నుండి రావి పహాడ్ 12 కిలోమీటర్లు 33 కెవి లైన్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు హుజూర్ నగర్ డివిజన్లోలో 4801అగ్రికల్చర్ పెండింగ్ కనెక్షన్స్ కోదాడ డివిజన్లో 3716 ఏజీయల్ కనెక్షన్లు పెండింగ్లో ఉన్నాయన్నారు వీటిని త్వరలో మంజూరు చేస్తామన్నారు హుజూర్ నగర్ మండలంలో 75 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి 16.72 లక్షలు చెల్లించాలన్నారు అదేవిధంగా కోదాడ సబ్ డివిజన్లో 17 ప్రాంతాలలో 1195 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి రెండు కోట్ల 15 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలన్నారు సింగల్ బెడ్ రూమ్ ఇండ్లకు కట్టాల్సిన డీడీలు ఒక కోటి 16 లక్షలు ఉన్నాయన్నారు మిషన్ భగీరథ హుజూర్నగర్ ఏరియాలో ఆరు ప్రాంతాలలో ఒక కోటి 83 లక్షలు చెల్లించాలన్నారు హుజూర్ నగర్ సబ్ డివిజన్లో 17 గ్రామ పంచాయతీలలో పది లక్షల 11000కట్టాల్సి ఉందన్నారు. కోదాడ డివిజన్లో 12 గ్రామపంచాయతీలకు 16 లక్షల 30000 వేలుచెల్లించాలన్నారు రానున్న వేసవికాలంలో ముందస్తు విద్యుత్తు వినియోగం కోసం హుజూర్నగర్ డివిజన్లో 412 ట్రాన్స్ఫార్మర్స్ అవసరం ఉంటాయన్నారు డివిజన్లో అన్ని రకాలైన విద్యుత్ పనులు జాప్యం లేకుండా త్వరగా పూర్తి కావడానికి తమ వంతు సహాయ శక్తుల కృషి చేస్తున్నామని ఆయన తెలియజేశారు సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే తమ పరిధిలో పరిష్కరిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన గ్రామ శివారులోని కీర్తి రైస్ మిల్లు వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, రురల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షేక్ నజీర్(42)అనే వ్యాపారి తన మిత్రుడైన నాగభైరవు వీర సీతారామరాజుతో కలిసి తన కారులో గుంటూరుకు బయలుదేరగా మార్గమధ్యలో మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులోని కీర్తి రైస్ మిల్లు వద్దకు రాగానే అదే సమయంలో వారు ప్రయాణిస్తున్న కారు ముందు ధీరావత్ సురేష్ అనే వ్యక్తి తన ట్రాక్టర్ను నిర్లక్ష్యంగా నడపడంతో ట్రాక్టర్ ట్రాలీ వెనుక భాగంలో కారు తగిలి షేక్ నజీర్ ఎడమ కంటిపై తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే మిర్యాలగూడలోనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స నిమిత్తం నల్లగొండకు తీసుకెళ్లాలని సూచించడంతో నజీర్‌ను నల్గొండకు తీసుకెళుతుండగా మార్గమధ్యలో చనిపోయాడు. కాగా మృతుడి తండ్రి షేక్ నాగుల్ మీరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మృతునికి ఒక భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



ఈ నెల 7న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు రానున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు ప్రారంభం అనంతరం నల్లగొండ పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించినట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున తరలివచ్చి సీఎం పర్యటనలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే నా బాధ్యత

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత నాది అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పులిపలుపుల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నూతన భవన నిర్మాణానికి 20 లక్షల ,బీరెల్లి గూడెం గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి 20 లక్షలు ,కొరటికల్ గ్రామంలో నూతనంగా నిర్మించే 33/11 కె వి విద్యుత్ సబ్‌స్టేషన్ కు 2 కోట్ల 30 లక్షల మంజూరైన నిధులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేయకుండా కుటుంబ అభివృద్ధి కోసం పాలన కొనసాగించిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మండల సీనియర్ నాయకులు దోటి నారాయణ, వట్టికోటి శేఖర్, అనంత స్వామి గౌడ్, మందుల బీరప్ప, ఎండి అన్వర్, పాల్వ జితేందర్ రెడ్డి , మేకల ప్రమోద్ రెడ్డి, మందుల సైదులు, దోటి శ్రీను ,జిట్టగోని సైదులు, రిషి గౌడ్, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తికి ఉన్నంత శక్తి విశ్వంలో ఎవరికి లేదు..

మహిళలకు ఉన్నంత శక్తి విశ్వంలో ఎవరికి ఉండదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ ల మునుగోడు నియోజకవర్గ మహిళా సంఘాలకు



గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కుటుంబాన్ని , ప్రభుత్వాలను నిలబెట్టాలన్న, కూలగొట్టాలన్న మహిళల చేతిలోనే ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు మహిళల పాత్ర కీలకంగా ఉందన్నారు. మహిళల సంక్షేమం కోసం ఎంత చేసినా తక్కువే అని అన్నారు. నూరు శాతం పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లులు కట్టించే బాధ్యత మాపై ఉందన్నారు . ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని రాబోయే రోజుల్లో నెరవేరుస్తాం అన్నారు.మహిళా శక్తి క్యాంటీన్లకు ప్రభుత్వం రూ.5 లక్షల రుణ సదుపాయం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి , నాగిరెడ్డి, ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ నరేందర్ , ఎంపీడీవో విజయ్ భాస్కర్ , ఏపీవో మహేశ్వర్ రావు పాల్గొన్నారు

ప్రజాపాలన విజయోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణం పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన యేడాది పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ ఆధర్యంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. బుధవారం ప్రభుత్వం జూనియర్ కాలేజీ ప్రాంగణంలో సాయంత్రం 6.00 గంటలకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే అట్టహాసంగా ప్రజా కళా యాత్ర వేదిక, స్థలము పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజా పాలన కళా యాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి సన్నాహక ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పైన కళాయాత్ర ప్రతినిధులు సంగీత, నాటక అకాడమీ ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, బృందం అన్ని జిల్లా పర్యటించడం జరుగుతుందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 7న ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందం ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పరస్పర సమన్వయంతో పని చేయాలన్నారు. అధికారుల కు సూచించారు. వేదికను అందంగా, ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేయాలని,



విద్యార్థులు, మహిళలు, యువతను సమీకరించాలన్నారు. కళా ప్రదర్శనలకు ఇబ్బంది తలెత్తకుండా సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, కళాకారులకు తగిన వసతి, భోజన సదుపాయాలు కల్పించాలని అన్నారు.వేదిక వద్ద అవసరమైన పక్షంలో అత్యవసర సేవల కోసం వైద్య బృందం అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్ర కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, భువనగిరి య పి డి ఓ, శ్రీనివాస్ ,జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, డి పి ఆర్ ఓ అరుంధతి, వైద్యా ఆరోగ్య అధికారి మనోహర్,ఎస్సీ, బీసీ, రెసిడెన్షియల్ జిల్లా అధికారులు, జయపాల్ రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

నల్గొండ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా మేకల ప్రమోద్ రెడ్డి

- రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ తో గెలుపొందిన ప్రమోద్ రెడ్డి
- 13,500 మెజార్టీతో ఘన విజయం సాధించిన మేకల ప్రమోద్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు మునుగోడు మండలంలోని ఎల్గాల గూడెం గ్రామానికి మేకల ప్రమోద్ రెడ్డి నల్గొండ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా 13,500 మెజార్టీతో గెలుపొందారు . రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన ఫలితాలలో అత్యధిక మెజార్టీ ప్రమోద్ రెడ్డి సాధించాడు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని జిల్లాలోని ప్రతి గడపగడపకు చేరే విధంగా తమ కృషి ఉంటుందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అదే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తమ గెలుపుకు దిక్సూచి అయిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలకు , యూత్ కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా గెలుపొందిన ప్రమోద్ రెడ్డికి మునుగోడు మండలంలోని కాంగ్రెస్ , యూత్ కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

నియోజవర్గ అధ్యక్షునిగా రాము యాదవ్

మునుగోడు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అబ్బనబోయిన రాము యాదవ్ , ఉపాధ్యక్షులుగా బోయపర్తి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మందుల సైదులు , మండల అధ్యక్షుడిగా పూర్ణచంద్ తోపాటు పలువురు ఎన్నికయ్యారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన తహసీల్దార్

నవతెలంగాణ-మునగాల

మండలం కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్టల్స్‌ను తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారమే అందించాలని ఆదేశించారు. బియ్యంలో ఎలాంటి పురుగులు లేకుండా చూసుకోవాలని సూచించారు. తాజా కూరగాయలను వినియోగించాలన్నారు. కిచెన్ మరియు వంటశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు వడ్డించే దాని కంటే ముందే స్కూల్లోని పనిచేసే ఒక టీచర్‌చే ప్రతిరోజు పరిశీలిం చాలన్నారు. సరిగా ఉంటేనే రిజిస్టర్లో నమోదు చేసిన తదుపరి మాత్రమే విద్యార్థులకు వడ్డించాలని తెలిపారు. మంచి నీరు కూడా సరఫరా చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సైదయ్య గౌడ్, టీచర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

డిపోలలో ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని, ప్రయాణ సౌకర్యాలు మెరుగు పరచాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, కోదాడ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహించి వారు మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు అనేక రకాల వాగ్దానాలు చేసిందని, అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీని ఇచ్చి, ఆ హామీని అమలుపరచినట్లే చేస్తూ, చివరకు దానికి తూట్లు పొడిచే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తుంది అన్నారు. ఎడమ చేతితో ఇచ్చి కుడిచేత్తో లాక్కున్నట్లు ఉచిత ప్రయాణ సందర్భంలో బస్సుల సంఖ్యను పెంచాల్సింది పోయి, ఉన్న బస్సులను రద్దు చేయడం మూలాన ప్రజలు ప్రయాణాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డిపో మేనేజర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, చందన బోయిన లక్ష్మి (ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు), పి ఓ డబ్ల్యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పావని, పి ఓ డబ్లుడివిజన్ ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, శ్యామల,ప్రగతిశీల యువజన సంఘం నాయకులు విజయ్,రజాక్, సయ్యద్, రాంప్రసాద్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు అంబటి బిక్షం, ఆనంద్, రంగయ్య, బాలస్వామి, మాలాంబి,ఫాతిమా, లక్ష్మమ్మ, మరియమ్మ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

నాస్ పరీక్షను పర్యవేక్షించిన మండల విద్యాధికారి

నవతెలంగాణ-తిరుమలగిరి

జాతీయ సాధన సర్వే-2024 దేశవ్యాప్తంగా 2024 బుధవారం నిర్వహించిన పరాక్ రాష్ట్రీయ సర్వేక్షన్ సర్వేలో భాగంగా తిరుమలగిరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు 3వతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న నాస్ పరీక్షను మండల విద్యశాఖాధికారి ఐ. శాంతయ్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 3 పాఠశాలల నందు అచీవ్మెంట్ టెస్ట్, సాధన పరీక్ష ప్రభుత్వ ప్రయివేటు అన్ని యాజమాన్యాల పరిధిలోని 3,6,9 తరగతుల విద్యార్థులకు అచీవ్మెంట్ టెస్ట్ అబ్జర్వర్లు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ల సహాయంతో పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. గత మూడు నెలలుగా ప్రశ్నల సరళి విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరచడం కొరకు మూడు మాదిరి పరీక్షలు నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల పర్యవేక్షణాధికారి నాతాల వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ బి.నగేష్ మరియు ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యానికి కళ ఒక ఆయుధం

- సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజా చైతన్యానికి కళ ఒక ఆయుధం లాంటిది అని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం బొమ్మగాని ధర్మభిక్షం భవన్‌లో జరుగుతున్న తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలలో కళాకారుల పాత్ర ఎంతో మహోన్నతమైనదని, భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలోను తర్వాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ ఇటీవల జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలోను కవులు కళాకారులు రచయితలు పోషించిన పాత్ర అద్వితీయ మైనదన్నారు. నేడు రాజకీయాలకు మతంరంగు పూసి ఒక మతాన్ని టార్గెట్ చేస్తూ మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం జరుపు కుంటున్న వారి నిజ స్వరూపాన్ని కళాకారులు బట్ట బయలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో



ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, సూర్యాపేట పట్టణ సీపీఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపనబోయిన వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు జంపాల మల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి జగన్ సహాయ కార్యదర్శి కే ఉప్పలయ్య తొట్ల ప్రభాకర్ కమ్మంపాటి రాము, ఎడెల్లి శ్రీకాంత్, అరుణ, చెన్నకేశవులు, రవి, ఖమ్మంపాటి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

7న యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ఒక యూనిట్ ప్రారంభం

- సీఎం రేవంత్ రెడ్డిచేతుల ముందుగా ప్రారంభం..ఎమ్మెల్యే

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో రెండు యూనిట్‌లో విద్యుదుత్పత్తిని ఈ నెల 7న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చెప్పారు.సీఎం పర్యటన నేపథ్యంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలసిబుధవారం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చి 31 నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను పూర్తి చేసి 4వేల మెగావాట్ల విద్యుత్తును గ్రిడ్డు కు అనుసంధానం చేస్తామని చెప్పారు. యాదాద్రి పవర్ ప్లాంట్ స్టేషన్ లోని పవర్ యూనిట్ 2లో అవుతున్న విద్యుత్ ఉత్పత్తిని జాతికి అంకితం చేసే కార్యక్రమం సీఎం చేతుల మీదుగా శనివారం



జరగనుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ ప్లాంట్ ను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చొరవతోనే పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు వేగంగా జరిగాయన్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నదని,భవిష్యత్తులో కోతలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా వేముల గోపీనాథ్

నవతెలంగాణ-శాలిగౌరారం



మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన వేముల గోపీనాథ్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం వెలువడిన ఫలితాలలో ఓపెన్ క్యాటగిరిలో తుంగతుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా గోపీనాథ్ ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయ్యేందుకు సహకరించిన యూత్ కాంగ్రెస్ నాయకులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలను తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వేముల గోపీనాథ్ వెల్లడించారు.

భారత ఆహార సంస్థ నూతన డివిజనల్ మేనేజర్‌గా సువీన్ కుమార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

భారత ఆహార సంస్థ, ఉమ్మడి నల్గొండ జిల్లా డివిజనల్ మేనేజర్ గా అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం నుండి బదిలీపై వచ్చిన సువీన్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సెప్టెంబర్ నెల నుండి ఇన్చార్జి డివిజనల్ మేనేజర్ గా వ్యవహరిస్తున్న హీరా సింగ్ రావత్ నుండి బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. కాగా, సువిన్ గతంలో కొద్దికాలం పాటు జిల్లా ఇన్చార్జి డివిజనల్ మేనేజర్ గా పనిచేశారు. సంస్థ ఏజీఎం (క్వ్యా సి), డా. రాఘవేంద్ర సింగ్, ఇతర సీనియర్ అధికారులు నూతన డివిజన్ మేనేజర్ సాదరంగా స్వాగతం పలికారు.

అన్నెబోయిన లక్ష్మమ్మకు ఎమ్మెల్యే సామేల్ నివాళులు

నవతెలంగాణ-శాలిగౌరారం



మండల పరిధిలోని బండమీదిగూడెం గ్రామంలో అన్నెబోయిన లక్ష్మమ్మ అకాల మరణం చెందారు,ఈ విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ బుధవారం లక్ష్మమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేలరూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నె బోయిన సుధాకర్,మాజీ వైస్ ఎంపిపి భూపతి అంజయ్య, అన్నె బోయిన శ్రీను,యానాల లింగారెడ్డి,బంటు బీరప్ప,కడారి అంజయ్య,కప్పల సత్య నారాయణ,కప్పల యాదయ్య,అన్నెబోయిన ఉప్పలయ్య,అన్నెబోయిన సైదులు పాల్గొన్నారు.

అటవీ, వన్య ప్రాణుల సంరక్షణపై డ్రాయింగ్ పోటీలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రభుత్వం ప్రజా పాలన విజయయోత్సవాలలో భాగంగా నాగార్జునసాగర్‌లోని అటవీ డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బీసీ గురుకుల పాఠశాలలో అటవీ, వన్యప్రాణుల సంరక్షణపై చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సంగీత, ఎఫ్ ఆర్ వో రాఘవేంద్రరావు, ఎఫ్ ఎస్ ఓ రవీందర్, ఎఫ్ బి ఓ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వల్ప భూకంపం

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంతో పాటు.మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ స్వల్ప భూకంపం బుధవారం ఉదయం వచ్చింది. దీంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు .రెండు, మూడు సెకండ్ల భూకంపానికి తీవ్ర భయాందోళనకు గురైన ప్రజలు ఇండ్లల్లో నుండి బయటికి పరుగులు తీశారు.

ఉద్దేశపూర్వకంగానే గురుకులాలపై సర్కారు నిర్లక్ష్యం

- బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు

నవతెలంగాణ-రామన్నపేట



ఉద్దేశపూర్వకంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలపై నిర్లక్ష్యం వహిస్తుందని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు ఆరోపించారు. బుధవారం మండలంలోని జనం పల్లి గ్రామ గురుకుల పాఠశాలను తన సందర్శించి, పరిస్థితులను తెలుసుకోవడానికి విచ్చేసిన సందర్భంగా అధికారులు లోనికి అనుమతి ఇవ్వకపోవడంతో గేటు దగ్గర నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉన్నటువంటి పరిస్థితులను అక్కడి స్థితిగతులను తెలుసుకోవడానికి వస్తే లోపటికి వెళ్లడానికి అధికారులు అనుమతి లేదని చెప్పారన్నారు. కనీసం గేటు దగ్గరికి విద్యార్థులను కూడా రానివ్వలేదని తాళాలు వేశారని ఆయన విమర్శించారు. అన్ని మంచిగుంటే లోపటికి ఎందుకు పంపించారని ఆయన ప్రశ్నించారు. దురుద్దేశంతోనే లోపటికి అనుమతించలేదని ఆయన ఆరోపించారు. గురుకులాల్లో అన్నీ సక్కగా ఉంటే ఈ భయమెందుకని ఆయన అన్నారు. విద్యార్థులకు సరిగ్గా ఆహారం పెట్టడం చేతకాని రేవంత్ రెడ్డి ఆ విషయం బయటకు రాకూడదని ఇలా నియంతృత్వ పోకడలకు పోతున్నారని మండిపడ్డారు. స్కూల్ ప్రిన్సిపాల్ కూడా లేకుండా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కేటాయించి, అక్కడ ఉన్నటువంటి పిల్లలకు కనీస అవసరాలు కూడా లేనటువంటి దుస్థితిలో స్కూల్ యాజమాన్యం ఉన్నదన్నారు. స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ లేదని, స్కూలుకు ఒక వాచ్మెన్ కూడా లేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు జాల అమరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్, టిఆర్ఎస్వి నాయకులు వల్లమల్ల సూర్య ప్రకాష్, చిన్నపాక రమేష్, చౌగోని సాయి, కళ్యాణ్, నక్క నరేందర్, నల్ల సైదులు, కొండగడప చింటూ, గంజి గణేష్, వల్లమళ్ల ఆనందం, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

రాంబాబుకు గొంగిడి సునీత పరామర్శ

నవతెలంగాణ-మోటకొండూరు



సికింద్రాబాద్ యశోద హాస్పటల్‌లో ఉన్న అమ్మనబోలు గ్రామానికి చెందిన రేగొండ రాంబాబును మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఊపిరితిత్తుల్లో కణతి చికిత్స పొందుతున్న రాంబాబు యోగ క్షేమాలు అడిగి డాక్టర్ మంజునాద్ బలేను వివరాలు అడిగి మెరుగైన వైద్యం అందించాలని తెలుపుతూ కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. వైద్యులు ప్రస్తుతం తన పరిస్థితి కనతి తొలగించామని నిలకడగా ఉందని వైద్యులు తెలిపారని అన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్



ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని తహసీల్దార్ ఎస్ కె. జమీరుద్దీన్ ఆదేశించారు. బుధవారం మండలంలోని ఒగోడు, టేకులగూడెం, నోముల, ఇస్లాంపూర్ గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఒగోడు, నోముల గ్రామాలలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయన వెంట రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా గణేష్ యాదవ్

నవతెలంగాణ-శాలిగౌరారం



మండలం పావురాల గూడెం గ్రామానికి చెందిన బొల్లి కొండ గణేష్, ఇటీవల తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం వెలువడిన ఫలితాలలో తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, బొల్లికొండ గణేష్ యాదవ్. గెలుపొందాడు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికయ్యేందుకు సహకరించిన యూత్ కాంగ్రెస్ నాయకులకు, మిత్రులకు,శ్రేయోభిలాషులకు, నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. మండలం వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు, యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటామని బొల్లికొండ గణేష్ ఓ ప్రకటనలో వెల్లడించారు.

తాత్కాలికంగా పత్తి కొనుగోలు బంద్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మిల్లులలో పత్తి నిల్వలు పేరుకపోయినందున తాత్కాలికంగా కొద్ది రోజులపాటు పత్తి కొనుగోలు నిలిపివస్తున్నట్లు సీసీఐ బయ్యర్ శ్రీనివాసరావు, మార్కెట్ కార్యదర్శి కిరణ్ కుమార్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండ వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న ఐదు పత్తి మిల్లులలో పరిమితి కంటే పత్తి అధిక మొత్తంలో వచ్చిందని దీంతో లోడింగ్ ,అన్లోడింగ్ కు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ప్రతి రైతు కూడా గమనించి తిరిగి కొనుగోలు చేసే ప్రకటన వరకు రైతులు మిల్లులకు పత్తి తీసుకురాకుండా సహకరించాలని కోరారు.